# క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుట

మూడవ పాఠము

## క్రమబద్ధతలలోని ప్రతిపాదనలు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

ధోరణి ........ 1

నిర్వచనము ........ 2

సూచనప్రాయం ........ 3

వాస్తవికమైన ........ 3

వేదాంత విషయాలు ........ 5

నేరుగా ........ 6

చట్టబద్ధత ........ 7

దైవిక అగోచరత ........ 7

ఆధునిక శాస్త్రీయ హేతువాదము ........ 9

స్థానము ........ 10

నిర్మాణము ........ 11

తాత్విక పరస్పరములు ........ 12

లేఖనము యొక్క అనువాదము ........ 13

సవాళ్లు ........ 13

వాస్తవికత క్షయకరణము ........ 15

వాస్తవికతల సమాకలనము ........ 19

విలువలు మరియు ప్రమాదాలు ........ 23

క్రైస్తవ జీవనము ........ 23

మెరుగుపరచుట ........ 23

అవరోధము ........ 24

సమాజములో పాలుపంపులు ........ 25

మెరుగుపరచుట ........ 26

అవరోధము ........ 27

లేఖన వివరణ ........ 29

మెరుగుపరచుట ........ 29

అవరోధము ........ 30

ముగింపు ........ 32

# క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుట

**మూడవ పాఠము**

క్రమబద్ధతలలోని ప్రతిపాదనలు

## ఉపోద్ఘాతము

ప్రపంచవ్యాప్తంగా చట్టస్థానాల్లో, ఒక న్యాయాధిపతి లేక న్యాయనిర్ణేత తమ దృష్టి కోణమును ఒప్పుకొనునట్లు చేయుటకు న్యాయవాదులు ప్రయత్నిస్తుంటారు. సదరు కేసు యొక్క మూల సత్యాలను ప్రతిఒక్కరు అర్థం చేసుకొనుట వారివారి వాదనలకు ఎల్లప్పుడు అవసరమైయున్నది. కాబట్టి, చాలాసార్లు న్యాయవిమర్శ చివర్లో, ప్రతిపాదనల పరంపరలతో సాధ్యమైనంత సూటిగా ఆ సత్యాలను చెప్తూ న్యాయవాదులు వాటిని సమీక్షిస్తారు. "ఇది సత్యము." "అది సత్యము." "ఇలా జరిగింది." "అలా జరిగింది."

కాగా అనేక విధాలలో, క్రమబద్ధ వేదాంతశాస్త్రము విషయములో కూడా ఇదే నిజమైయున్నది. క్రమబద్ధీకులు కూడా కొన్ని సత్యాలను, అనగా కొన్ని *వేదాంతపరమైన* సత్యాలను స్థాపించబద్ధులైయున్నారు. కాబట్టి, వారి వాదనలను సూటియైన వేదాంత ప్రతిపాదనలుగా వారు చూపిస్తారు.

*క్రమబద్ధమైన వేదాంతశాస్త్రమును నిర్మించుట* అనే మన పాఠ్యక్రమములో ఇది మూడవ పాఠము మరియు ఈ పాఠమునకు మనము "క్రమబద్ధతలలోని ప్రతిపాదనలు" అని పేరు పెట్టాము. మంచిదైన క్రైస్తవ వేదాంతశాస్త్రమును పరిశోధించుటకు, వివరించుటకు మరియు పరిరక్షించుటకు సంప్రదాయబద్ధమైన క్రమబద్ధ వేదాంతపండితులు సమర్పణతో ఉన్నారు. మరియు మనము ఈ పాఠములో చూడబోతున్నట్లుగా, ఆ సమర్పణలోని ప్రధానమైన భాగము, క్రైస్తవ విశ్వాసాలను వేదాంతశాస్త్రపరమైన ప్రతిపాదనలలో వ్యక్తపరచడమైయున్నది.

మన పాఠము మూడు ప్రధాన భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, క్రమబద్ధతలలోని ప్రతిపాదనలను గూర్చిన సామాన్య ధోరణిని పొందుతాము. అవి ఏవి? మరియు క్రమబద్ధమైన వేదాంతశాస్త్రమును నిర్మించే క్రమంలో అవి ఎలా సరిపడతాయి? రెండవదిగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రంలో ప్రతిపాదనలు ఎలా ఏర్పడతాయి అనేది పరిశీలిస్తాము. మరియు మూడవదిగా, ప్రతిపాదనలపై ఇలా దృష్టిసారించడములోని విలువలను మరియు అపాయములను కూడా మనము పరీక్షిస్తాము. కొన్ని ప్రధాన అంశాలను పరిశీలించుటకు, క్రమబద్ధమైన వేదాంతశాస్త్రమును నిర్మించుటలోగల సాధారణ ధోరణివైపు మన దృష్టిని మళ్లిస్తూ మొదలు పెడదాము.

## ధోరణి

క్రమబద్ధతలలోని ప్రతిపాదనల విషయములో మన ధోరణి మూడు విషయాల మీద దృష్టిపెడుతుంది. మొదటిగా, ఈ ప్రతిపాదనల సాధారణ నిర్వచనమును మనము ఇస్తాము. రెండవదిగా, వాటి యొక్క చట్టబద్ధత మీద దృష్టిపెడతాము. మరియు మూడవదిగా, వేదాంతపరమైన ప్రతిపాదనల యొక్క స్థానమును మనము వివరిస్తాము. ఒక క్రమబద్ధమైన వేదాంతశాస్త్రమును నిర్మించుక్రమంలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాటికున్న పాత్ర ఏది? వేదాంతపరమైన ప్రతిపాదనలను గూర్చిన నిర్వచనమును మొదటిగా మనము చూద్దాము.

## నిర్వచనము

వేదాంతశాస్త్రమును అనేక విధాలుగా వ్యక్తపరచవచ్చునని మనమంతా భావిస్తాము అని నేననుకొంటున్నాను. మనము ప్రార్థించినప్పుడు, పాడినప్పుడు, సువార్త చెప్పినప్పుడు, మన బిడ్డలకు బైబిలులోని కథలను చెప్పినప్పుడు, లేదా మన స్నేహితులతో మన విశ్వాసమును గూర్చి చర్చించినప్పుడు, మనము క్రైస్తవ వేదాంతశాస్త్రమును వ్యక్తపరుస్తున్నాము. కాని క్రమబద్ధమైన వేదాంతశాస్త్రములో, వేదాంతశాస్త్రము మాటల్లో చెప్పబడే ఒక ముఖ్యమైన విధానము ఉంది, మరియు అది వేదాంతపరమైన ప్రతిపాదనల రూపంలో ఉంది. మన ఉద్దేశాల కోసం, వేదాంత ప్రతిపాదనలను ఈ విధంగా నిర్వచిద్దాం:

కనీసం ఒక వాస్తవపు వేదాంత ప్రకటనసైనా సాధ్యమైనంత నేరుగా వక్కాణించునటువంటి ఒక సూచనప్రాయపు వాక్యమే ఈ వేదాంతపరమైన ప్రతిపాదన.

ఈ నిర్వచనము యొక్క వివరములను చూచుటకు మునుపు, మన అర్థమునకు సంబంధించిన కొన్ని ఉదాహరణలను చూద్దాం.

విలియమ్ షెడ్ రచించిన *డాగ్మేటిక్ థియోలజి* అనే పుస్తకము యొక్క రెండవ భాగములోని రెండవ అధ్యాయములో, క్రీస్తు యొక్క ద్విపాక్షిక విధేయతను గూర్చి ఆయన ఈ క్రింది విధంగా చెప్పాడు:

> క్రీస్తు యొక్క క్రియాత్మక మరియు నిష్క్రియాత్మక విధేయతల మధ్య వ్యత్యాసమును చూడాలి. వీటిలో రెండవది ప్రతివిధమైన క్రీస్తు శ్రమలను సూచిస్తుంది… నైతిక ధర్మశాస్త్రమును పరిపూర్ణముగా ఆయన జరిగించడమే క్రీస్తు క్రియాత్మక విధేయతయైయున్నది.

ఇక్కడ షెడ్ మూడు ప్రధానమైన ప్రకటనలు చేస్తున్నాడు. మొదటిగా, క్రీస్తు విధేయతను రెండు విభాగాలుగా వివరించవచ్చుననే ఒక సాధారణ ప్రకటనను ఆయన చేసాడు: క్రియాత్మక మరియు నిష్క్రియాత్మక. రెండవది, క్రీస్తు శ్రమలను భరించడమే ఆయన నిష్క్రియాత్మక విధేయత అనునది. మరియు మూడవది ఏమనగా, దేవుని నైతిక ధర్మశాస్త్రమును మచ్చలేకుండా సంపూర్ణం చేయడమే క్రీస్తు యొక్క క్రియాత్మక విధేయతయైయున్నది.

ఇప్పుడు, మన మునుపటి పాఠములను గుర్తుతెచ్చుకొంటే, షెడ్ రెండు సాంకేతికమైన వేదాంత పదములపై తన దృష్టి నిలిపాడని మనము చూడవచ్చు: "నిష్క్రియాత్మక విధేయత" మరియు "క్రియాత్మక విధేయత." కానీ ఈ పాఠంలో, షెడ్ వంటి వేదాంత శాస్త్రవేత్తలు సాంకేతిక పదాలను వేదాంతపరమైన ప్రతిపాదనలలో ఎలా ఉపయోగిస్తున్నారు అనే విషయముపై ఎక్కువ ఆసక్తిని చూపుతాము. ఈ విషయమును మరింత అధ్యయనం చేయుటకు, మన నిర్వచనమును మరలా చూద్దాం:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కనీసం ఒక వాస్తవపు వేదాంత ప్రకటననైనా సాధ్యమైనంత నేరుగా వక్కాణించునటువంటి ఒక సూచనప్రాయపు వాక్యమే ఈ వేదాంతపరమైన ప్రతిపాదన.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ప్రతిపాదనల యొక్క నాలుగు లక్షణములపై ఈ నిర్వచనము దృష్టి పెడుతుంది. మొదటిగా, అవి "సూచనప్రాయపు వాక్యములు." రెండవదిగా, అవి వాస్తవికమైన ప్రకటనలు. మూడవదిగా, ఈ వాస్తవికమైన ప్రకటనలు ప్రధానంగా వేదాంతపరమైన స్వభావము గలవిగా ఉన్నాయి. మరియు నాల్గవదిగా, అవి సూటియైన వాస్తవిక వేదాంత ప్రకటనలను చేస్తున్నాయి, లేదా అవి విషయాలను "సాధ్యమైనంత సూటిగా" ప్రకటిస్తున్నాయి అని కూడా మనము చెప్పవచ్చు.

ఈ నిర్వచనములోని ఒక్కొక్క భావమును తీక్షణంగా మనము చూద్దాం, మరియు వేదాంతపరమైన ప్రతిపాదనలు సూచనప్రాయమైన ప్రకటనలు అనే అంశముతో మొదలెడదాము.

## సూచనప్రాయం

సాధారణ మానవ భాషలో అనేక విధములైన వాక్యాలు ఉంటాయని మనకందరికీ తెలుసు. ఉదాహరణకు, "నా తాళపు చెవి ఎక్కడ ఉంది"? అనేది ఒక ప్రశ్నరూపములో ఉన్నది, అనగా ఒక ప్రశ్న. "తలుపు తెరువు" అనునది ఒక ఆజ్ఞతో కూడిన వాక్యము ఎందుకంటే అది ఒక ఆజ్ఞను లేదా ఆహ్వానాన్ని ఇస్తుంది. ఈ వాక్యములలో ఏ ఒకటీ కూడా ప్రతిపాదనకు సరిపడినది కాదు. కాని, "నా తాళము తలుపును తెరుస్తుంది" అనేది సూచనప్రాయమైన వాక్యము, ఎందుకంటే సదరు తాళపుచెవి ఏమి చేయగలదో ఈ వాక్యము చెప్తుంది.

క్రమబద్ధమైన వేదాంతపండితులు తమ తమ ఆలోచనలను వ్యక్తపరచునప్పుడు, అన్ని విధములైన భావములను వారు ప్రయోగిస్తారు, కానీ అదే సమయములో క్రమబద్ధ వేదాంతశాస్త్రములో వ్యక్తీకరణకు ప్రధానమైన విధానము సూటిగా చేసే సూచనప్రాయపు ప్రకటనలు అని మనము తెలుసుకోవాలి. ఈ విధమైన భావవ్యక్తీకరణ ఎంతటి ఆధిపత్యం గలదంటే, ఇలా కాకుండా వేరే విధములో సాంప్రదాయబద్ధమైన క్రమబద్ధ వేదాంతశాస్త్రమును లిఖించుట అసాధ్యము.

ప్రతిపాదనలు సూచనప్రాయపు వాక్యముల రూపములో ఉన్నాయని అర్థము చేసుకొనుటతో పాటుగా, అవి వాస్తవికమైన ప్రకటనలను వక్కాణించుటకు రూపించబడినవిగా ఉన్నాయని చూడడం కూడా ప్రాముఖ్యమైయున్నది.

## వాస్తవికమైన

ప్రతిపాదనలు వాస్తవాలను గుర్తించి వాటిని వివరిస్తాయి. కాగా సహస్రాబ్ది కాలముగా, వివిధరకములైన ప్రతిపాదనలు వివిధములైన వాస్తవిక ప్రకటనలు చేస్తాయని తత్వవేత్తలు, వేదాంతపండితులు మరియు భాషాపండితులు గమనించారు. సమగ్ర పద్ధతిలో ఈ విషయములను మనము చూచుటకు చాలా సంక్లిష్టమైనవిగా ఉన్నాయి, కానీ ఈ విషయములను ఎక్కువగా సులభతరం చేస్తామేమో అనే ప్రమాదమును దృష్టిలో ఉంచుకొని, క్రమబద్ధ వేదాంతశాస్త్రమును అన్వేషించు క్రమములో ఈ ప్రతిపాదనలను గూర్చిన రెండు అంశాలను మనము మనస్సులో ఉంచుకోవాలని గుర్తిస్తాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

హేతువుపై అరిస్టాటిల్ చేసిన రచనలలో పాతుకొనియున్న చర్చల ఆకృతులను అనుసరించి, ప్రతిపాదనలను మొదటిగా వాటి పరిమాణము ఆధారంగా మరియు రెండవదిగా వాటి నాణ్యత ఆధారంగా విభజించవచ్చునని మనము సూచిస్తాము.

మొదటిగా, వాటి వాటి అంశముల పరిమాణము ఆధారంగా ప్రతిపాదనలను వివరించవచ్చును. సార్వత్రిక ప్రతిపాదనల అంశములో మినహాయింపులు లేకుండా సదరు సమితులలోని అన్ని సంగతులు ఉంటాయి. ఉదాహరణకు, “అన్ని క్షీరదలకు జుట్టు ఉంటుంది,” అనే మాట క్షీరదములన్నిటి విషయములో ఉండే ఒక వాస్తవాన్ని గూర్చి చెప్తుంది.

ఇదే విధములో, క్రమబద్ధ వేదాంతపండితులు తరచు వేదాంతశాస్త్రములో సార్వత్రికమైన ప్రకటనలు చేస్తుంటారు. “మానవులందరూ కూడా దేవుని పోలికెలోనే ఉన్నారు,” లేదా “శ్రేష్టమైన ప్రతి వరమును దేవుని నుండే వస్తుంది” అనునటువంటి విషయాలు క్రైస్తవ వేదాంతపండితులు చెప్పడం సర్వసాధారణం.

మరొకవైపు చూస్తే, మిగిలిన ప్రతిపాదనలు “ప్రత్యేకమైనవి”గా ఉన్నాయి, ఎందుకంటే వాటి అంశములు సమగ్ర సమితిలో కేవలం కొన్నింటికి మాత్రమే అన్వయింపబడతాయి. ఉదాహరణకు, “ఈ ఇల్లు నా ఇల్లు” అని నేను చెబితే, సార్వత్రికమైనది కాక కేవలం ప్రత్యేకమైనదిగా ఉన్న ఒక వాస్తవిక ప్రకటనను మాత్రమే నేను చేస్తున్నాను. అన్ని ఇండ్లను గూర్చి నేను ఏమియు చెప్పడం లేదు, కేవలం నా యింటిని గూర్చి మాత్రమే చెప్తున్నాను.

క్రమబద్ధీకులు తరచు ప్రత్యేకమైన వాస్తవిక ప్రకటనలు చేస్తుంటారు. ఉదాహరణకు, “కొంతమంది సంఘ సభ్యులు అవిశ్వాసులు,” లేదా “పౌలు ఒక అపొస్తలుడు” అనునటువంటి కొన్ని కొన్ని మాటలు వారు చెప్పవచ్చు.

ఇప్పుడు చాలా వరకు, పరిణామములను క్రమబద్ధీకులు సాధ్యమైనంత క్షుణ్ణంగా వివరించుటకు ప్రయత్నిస్తారు – కొన్నిసార్లు బైబిలులోని కొన్ని వచనముల కంటే కూడా మరింత క్షుణ్ణంగా వివరిస్తారు. కాని ఎప్పటికప్పుడు, మినహాయింపులను ప్రస్తావించకుండానే వారు విషయాలను సాధారణ అంశాలుగా సంక్షేపిస్తుంటారు. ఉదాహరణకు, “మానవులందరూ పాపులే” అని చెప్పడం క్రమబద్ధ వేదాంతశాస్త్రజ్ఞునికి సర్వసాధారణమే. మరియు ఒక్కసారి చూడగా, ఈ సార్వత్రిక ప్రతిపాదన నిజమే అనిపిస్తుంది. కాని ఈ వాక్యము అది ఉండదగినంత ఖచ్చితముగా అయితే లేదు. వాస్తవానికి, యేసు ఒక మానవుడనియు, అయినప్పటికీ ఆయన నీతిమంతుడనియు లేఖనముల సారము చెప్తుంది. కాబట్టి, ఎప్పటికప్పుడు, వారు వివరిస్తున్న తరగతులలో క్రమబద్ధీకులు సమస్తమును గూర్చి ఏమైనా చెప్తున్నారా లేదా కేవలము ఒక భాగము గూర్చి మాత్రమే చెప్తున్నారా అని ఒకసారి ఆగి మనలను మనము ప్రశ్నించుకోవడం మంచిది.

రెండవదిగా, పరిణామముతో పాటుగా, ప్రతిపాదనలను వాటి వాటి నాణ్యతల ఆధారంగా కూడా విభజించవచ్చు. అనగా, వాటిని నిశ్చయాత్మకమైన లేదా అభావార్ధకమైన స్థిరీకరణలుగా విభాగించవచ్చు. ఒక వైపున, నిశ్చయాత్మకమైన ప్రతిపాదనలు ఒక విషయము వాస్తవము అని భావార్ధకముగా చెప్తాయి. మన దైనందిన మాటలలో, “ఈ కుక్క నాది” అనేటువంటి కొన్ని మాటలను మనము ప్రయోగిస్తాము. ఇది ఒక ప్రత్యేకమైన మరియు నిశ్చయాత్మకమైన వాక్యము. ఒక ప్రత్యేకమైన కుక్క అనునది నాకు చెందిన అనేక వస్తువులలో ఒకటి అని ఇది నిశ్చయిస్తుంది. క్రమబద్ధ వేదాంతశాస్త్రములో, “కొన్ని బైబిలు వాక్యములు పరిశుద్ధపరచబడుటను గూర్చి బోధిస్తున్నాయి” అనునటువంటి ప్రతిపాదన కూడా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రత్యేకమైన నిశ్చయాత్మక ప్రతిపాదనయై యున్నది, ఎందుకంటే కనీసం కొన్ని బైబిలు వాక్యాలు అయినా ఈ కోవలోనికి చెందినవిగా ఉన్నాయి అని ఇది తెలియజేస్తుంది.

సాధారణ జీవితములోని ఒక సార్వత్రిక మరియు నిశ్చయాత్మకమైన వాక్యము ఈ క్రింది విధముగా ఉండవచ్చు: "నేను పోగొట్టుకొనిన ప్రతి ఒక్కటీ ముఖ్యమైనదే." ఎందుకంటే నాకు ముఖ్యమైనవి అని నేను భావించే వాటిలో నేను పోగొట్టుకొనిన ప్రతి ఒక్కటీ కూడా కనీసం ఒక భాగమైనా అయ్యున్నదని ఇది భావార్ధకముగా తెలియజేస్తుంది. అధ్యయన రంగంలో క్రమబద్ధీకులు తరచు ఇటువంటి ప్రకటనలనే చేస్తుంటారు. ఉదాహరణకు, "సృష్టింపబడిన ప్రతి ఒక్కటీ దేవునిచే సృష్టింపబడినది" అనే ఈ వాక్యమును పరిగణించండి. సృష్టింపబడినది ఏదైతే ఉన్నదో అదంతయు కూడా దేవునిచే సృష్టింపబడిన వస్తువుల సమితిలో భాగముగా ఉన్నదని ఈ ప్రతిపాదన నిశ్చయిస్తుంది.

మరొక వైపు, ప్రతిపాదనలకు అభావార్ధకమైన గుణము కూడా ఉండవచ్చు మరియు అవి సార్వత్రికమైనవి కావచ్చు లేదా ప్రత్యేకమైనవి కావచ్చు. ఉదాహరణకు, "ఈ ఇల్లు నా ఇల్లు కాదు" అని నేను చెప్పినప్పుడు, ఒక ప్రత్యేకమైన మరియు అభావార్ధకమైన ప్రతిపాదనను నేను చేస్తున్నాను. మరియు ఒకవేళ నేను సార్వత్రిక మరియు అభావార్ధక ప్రతిపాదన చేయాలంటే, "ఈ గదిలో ఉన్న ఒక్కరు కూడా ఆంగ్లములో మాట్లాడలేరు" అనునటువంటి మాట ఏదైనా నేను చెప్పవచ్చు. అభావార్ధకమైన ప్రకటనలు కూడా క్రమబద్ధ వేదాంతశాస్త్రములో అగుపడుతాయి. ఉదాహరణకు, "యేసు పాపి కాడు" అనేది ఒక అభావార్ధకమైన మరియు ప్రత్యేకమైన ప్రతిపాదన. యేసు అను ఒక వ్యక్తిని గూర్చిన ఒక సంగతిని ఇది ఖండిస్తుంది. మరియు వేదాంతములో సార్వత్రిక అభావార్ధకములను కూడా చూడవచ్చు, "అవిశ్వాసిగా ఉండు యెవడు కూడా రక్షింపబడలేడు" అనునటువంటి ప్రకటనల వంటివి. రక్షణను పొందుకొనువారి జాబితాలో అవిశ్వసతలోనే నిలిచియుండు ఏ ఒక్క వ్యక్తి కూడా ఉండడు.

క్రమబద్ధ వేదాంతశాస్త్రమును మనము అధ్యయనం చేస్తుండగా పరిమాణము మరియు నాణ్యతలకు మధ్యగల ఈ వ్యత్యాసములను మదిలో ఉంచుకోవడం ప్రాముఖ్యం. వీటి విషయములో భ్రమిస్తే వేదాంతపండితులు చెప్తున్న విషయాలపై అనేకమైన తీవ్ర అపార్ధాలు చోటుచేసుకుంటాయి.

మన నిర్వచనములోని మూడవ కోణమునకు ఇప్పుడు మనము తిరుగుదాము: వేదాంతపరమైన ప్రతిపాదనలు వేదాంతపరమైన ప్రకటనలను చేస్తాయి.

## వేదాంత విషయాలు

మన నిర్వచనములో తెలియజేసినట్లు, వేదాంతపరమైన ప్రతిపాదనలు కేవలము వాస్తవిక ప్రకటనలు మాత్రమే చేయడం కాదు గాని వాస్తవిక వేదాంత ప్రకటనలను చేస్తాయి. వేదాంతశాస్త్రము యొక్క విధులలో సరిగా ఇమడలేని చారిత్రిక వాస్తవాలను గూర్చి మరియు తాత్విక భావనలను గూర్చి క్రమబద్ధ వేదాంతపండితులు ప్రస్తావిస్తుంటారు అనేది సత్యము. కాని వారి ప్రధాన అంశము వేదాంతశాస్త్రమైయున్నది.

"వేదాంతశాస్త్ర వాస్తవాలు" అను మాట ద్వారా మనము ఏమి చెప్పగోరుచున్నామో గ్రహించుటకు, వేదాంతశాస్త్రము అనేది చాలా విశాలమైన అంశము అనే విషయాన్ని మనము గుర్తుంచుకోవాలి. వేదాంతశాస్త్రమునకు రెండు అక్కరలు ఉన్నాయని థామస్ అక్వినాస్ అనే రచయిత నిర్వచించడం మీకు గుర్తుండవచ్చు. సుమ్మ *థియోలజిక* అనే రచనలోని మొదటి పుస్తకము, మొదటి అధ్యాయము, ఏడవ భాగములో అక్వినాస్ వేదాంతశాస్త్రమును "పరిశుద్ధ సిద్ధాంతము"గా వర్ణించి ఈ విధంగా నిర్వచించాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **ఇది ఒక సమైక్యమైన శాస్త్రము ఇందులో అన్ని సంగతులు కూడా దేవుడు అనే అంశము ద్వారానే పరిగణించబడతాయి ఎందుకంటే అవి దేవుడే అయి ఉంటాయి లేదా అవి దేవునికి సంబంధించినవిగా అయినా అయి ఉంటాయి.**

స్వయానా దేవుని గూర్చిన అధ్యయనమునే కలిగియుండు దేవుని గూర్చిన వేదాంతశాస్త్రమునకు మరియు దేవునికి సంబంధించిన ఇతర విషయములను కూడా అధ్యయనం చేయునట్టి సాధారణ వేదాంతశాస్త్రమునకు మధ్యగల క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాధారణ వ్యత్యాసము అక్వినాస్ మాటల్లో కనబడుతుంది.

ఈ సాధారణ వ్యత్యాసముతో పాటుగానే, వేదాంతశాస్త్రములోని ఈ రెండు స్థాయిలను గూర్చి క్రమబద్ధీకులు దృష్టిస్తారు. ఒక వైపున, స్వయానా దేవునికి సంబంధించిన ప్రకటనలను చేయడం ద్వారా క్రమబద్ధీకులు దేవుని గూర్చిన వేదాంతశాస్త్రముపై దృష్టిస్తారు. ఈ విధమైన విషయాలను వారు చెప్తారు: "దేవుడు పరిశుద్ధుడు," లేదా "దేవుడు ఈ లోకమును సృష్టించాడు."

కానీ మరొక వైపున, మరింత విశాల దృక్పథంలో, సాధారణ వేదాంతశాస్త్రమును గూర్చి కూడా క్రమబద్ధ వేదాంతపండితులు కొంత పట్టింపుకలిగి, దేవునితో సంబంధము కలిగియుండు సృష్టిలోని సంగతులను గూర్చి కూడా మాట్లాడతారు. రక్షణను గూర్చి, వారు "రక్షణ అనునది దేవుని కృప ద్వారా జరుగుతుంది," లేదా మానవుని స్థితిని గూర్చి మాట్లాడుతూ, "నేటికాలములో జీవిస్తున్న ప్రజలందరూ పాపులే" అనునటువంటి కొన్నికొన్ని సాధారణ ప్రకటనలు చేస్తారు. ఈ అర్థములో, దేవుని గూర్చి మాత్రమే కాక వేదాంత ప్రతిపాదనలు అనేక విషయాలను ప్రస్తావిస్తాయి, కానీ ఎల్లప్పుడూ కనీసం అంతరంగికముగానైనా దేవునితో వాటికున్న సంబంధం నేపథ్యంలోనే వాటిని గూర్చి ప్రస్తావిస్తాయి.

నాల్గవ స్థానములో, నేరుగా లేదా సూటిగా ఉండాలనే హెచ్చైన అక్కరతో తమ ఆలోచనలను వ్యక్తపరచాలని క్రమబద్ధ వేదాంతపండితులు చూస్తుంటారు అని గమనించడం ప్రాముఖ్యం.

## నేరుగా

వాస్తవానికి, దేనిని గూర్చిన ఏ వివరణయైనా, ఖచ్చితముగా దేవుని గూర్చినదైతే కానేకాదు, సంపూర్ణమైనది కాదని మనము గుర్తించాలి. కానీ అదే సమయములో, వేదాంతపరమైన ప్రతిపాదనలను రూపొందించుచుండగా క్రమబద్ధీకులు సాధ్యమైనంత నేరుగా ఉండటానికి ప్రయత్నిస్తారు.

ఒక క్రమబద్ధ వేదాంతపండితుడు ఈ క్రింది విధముగా చెప్పడం అనేది చాలా అసాధారణమైన విషయం: "ప్రభువు ఒక కాపరి," మరియు అంతటితో దానిని విడిచిపెట్టుట. ఈ వాక్యము లేఖనములకు సత్యమైనదే, కానీ ఉపమాలంకారము మరియు ఇతర భాషాభాగముల వంటి విషయములను పరోక్షంగా ప్రయోగించే పద్ధతిని క్రమబద్ధీకులు నివారిస్తారు. కాబట్టి, "ప్రభువు ఒక కాపరి" అని అనడం కంటే "తన ప్రజల పట్ల దేవునికి ప్రత్యేకమైన దైవకృత శ్రద్ధ ఉంటుంది" అనునటువంటి వాక్యములు చెప్పడానికే క్రమబద్ధీకులు ఎక్కువ మొగ్గు చూపుతారు. సాధ్యమైనంత వరకు తేటయైన, సూటియైన, వచనములతో తమ ప్రతిపాదనలను వ్యక్తపరచుటకు వారు ఇష్టపడతారు.

సారాంశంగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ఆధిపత్యం వహించే ఒక ప్రత్యేక విధమైన భావవ్యక్తీకరణపై మన దృష్టి నిలుపుతున్నామని మన మదిలో ఉంచుకోవాలి. మన ఉద్దేశముల కొరకు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వేదాంతపరమైన భావాలు సూచనప్రాయమైన వాక్యాలుగా ఉన్నాయని మరియు కనీసం ఒక వాస్తవిక వేదాంత ప్రకటననైనా అవి వక్కాణిస్తాయి అని మనము ఆలోచించవచ్చు.

ఈ మూల నిర్వచనమును మదిలో ఉంచుకొని, ఈ విషయములోని సాధారణ ధోరణి యొక్క రెండవ అంకమును మనము చూడవలెను: ప్రతిపాదనలతో వేదాంతశాస్త్రమును నిర్మించుటకు గల హేతుబద్ధత ఏమిటి? ఈ విధానమును చట్టబద్ధమైనదిగా చేయునది ఏది?

## చట్టబద్ధత

సంఘ చరిత్ర ఆద్యంతం, సూటియైన వాక్యముల రూపములో క్రైస్తవులు తరచు తమ విశ్వాసమును వ్యక్తపరుస్తూ వచ్చారు. నాల్గవ శతాబ్దమునకు చెందిన నైసియా విశ్వాస ప్రమాణము యొక్క ఆరంభ మాటలను వినండి:

> పరలోక భూలోకములకును, దృశ్యాదృశ్యములైన అన్నిటికిని సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన ఏకైక దేవుని నమ్ముచున్నాను.

ప్రాముఖ్యమైన ఇతర వేదాంత ప్రతిపాదనలను కూడా నైసియా విశ్వాస ప్రమాణము ఇస్తుంది. శతాబ్దములుగా క్రైస్తవులచే ఈ సూత్రము మరియు ఇతర సూత్రములు ఆమోదింపబడినవి.

అదే సమయములో, చరిత్ర ఆద్యంతం వేదాంతపరమైన ప్రతిపాదనలను ప్రయోగించుటను గూర్చిన చట్టబద్ధతను ప్రశ్నించిన వారు కూడా ఉన్నారు. మన ఉద్దేశముల కొరకు, లేవనెత్తబడిన రెండు ప్రధాన అభ్యంతరములను ప్రస్తావిద్దాం: ఒక వైపున, దైవిక అగోచరత అనే సిద్ధాంతము నుండి లేవనెత్తబడిన సవాళ్లు; మరొక వైపు, ఆధునిక శాస్త్రీయ హేతువాదము వలన కలిగిన సవాళ్లు. దైవిక అగోచరత అనే సిద్ధాంతం వలన ఎట్టి ప్రశ్నలు లేవనెత్తబడ్డాయో మొదట గమనించండి.

### దైవిక అగోచరత

ఈ సిద్ధాంతమునకు పునాదిగా ఉన్న యెషయా 55:8-9 వచనములలోని ప్రసిద్ధ మాటలు మనకందరికీ తెలుసును.

> "నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు" ఇదే యెహోవా వాక్కు. "ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి" (యెషయా 55:8-9).

దురదృష్టవశాత్తు, దేవుడు మన మానసిక సామర్థ్యతలకు ఎంతో దూరంగా ఉన్నందున ఆయనను అంత సునాయాసంగా మనము వివరించలేము అనే ఆలోచనను బలపరచడానికి, అనేక చోట్ల, ఇది మరియు ఇటువంటి ఇతర వాక్యభాగాలు ఉపయోగించబడ్డాయి.

ఈ ఆలోచనలో, దేవుడు ప్రేమయై ఉన్నాడు అనడం అంటే నిజముగా వివరించబడలేని ఒక విషయమును గూర్చి మాట్లాడడమే అవుతుంది. రక్షణకు యేసు ఒక్కడే మార్గం అని చెప్పడం అంటే హేతుబద్ధమైన వివరణ లేకుండా దేవుని పరిమితము చేయడమే అవుతుంది.

కాగా ఈ విధమైన ఆలోచన చరిత్ర ఆద్యంతం అనేకమైన రూపాలు తీసుకొంది. ఉదాహరణకు, దేవుని గూర్చి ఏదైనా చెప్పుటకు ఏకైక మార్గము *వియ నెగెటివ* అనే మార్గమును అనుసరించడమే – అంటే నిరాకరణ మార్గం. ఈ ఆలోచనలో, దేవుని గూర్చి భావార్ధకమైన ప్రకటనలను మనము చేయలేము. ఆయనను సృష్టితో పోల్చి చూడడం ద్వారా ఆయనను గూర్చిన సంగతులను కేవలము మనము నిరాకరించడం మాత్రమే చేయగలం. "దేవుడు ప్రదేశమునకు పరిమితము కాడు." "దేవుడు సమయముతో కట్టివేయబడినవాడు కాడు." "దేవుడు భౌతికమైనవాడు కాదు" వంటి వాక్యములను మాత్రమే మనము చెప్పగలుగుతాము. చరిత్ర ఆద్యంతం, దేవుని భావార్ధకముగా వివరించుటకు గానీ లేదా ఆయనకు సంబంధించినంతలో వస్తువులను వివరించడం కానీ కేవలం మనకు సాధ్యపడని విషయం అని ఒక విధమైన అనుమానాస్పద, అజ్ఞేయ వేదాంతపండితులు వాదించారు.

తప్పుదోవపట్టించునటువంటి ఈ దృక్పథములకు భిన్నంగా, క్రీస్తు అనుచరులముగా మనము లేఖనముల సాక్ష్యము ద్వారా వేదాంతపరమైన ప్రతిపాదనల చట్టబద్ధతను మూల్యాంకనం చేయాలి. దేవుడు తన్నుతాను బయలుపరచుకొనినప్పుడు ఆయన తెలుసుకొనబడతాడు అనే సత్యముతో పాటే దేవుని అగోచరతను గూర్చి మాట్లాడుతూ సంప్రదాయబద్ధమైన క్రమబద్ధ వేదాంతపండితులు లేఖనములను అనుసరిస్తారు. ఒక ప్రక్కన, *పూర్తిగా* మనము దేవుని తెలుసుకోలేము, మరొక ప్రక్క, *తననుతాను బయలుపరచుకొనినప్పుడు సగభాగముగా ఆయనను మనము తెలుసుకొనగలుగుతాము.* మరియు దేవుని గూర్చిన ఈ పాక్షిక జ్ఞానము కూడా నిజమైన జ్ఞానమే. ఈ వ్యత్యాసమును లేఖనములోని ఒక వాక్యభాగము స్పష్టపరుస్తుంది: ద్వితీయోపదేశకాండము 29:29. ఈ వచనములో, ఇశ్రాయేలు వారికి మోషే ఈ విషయమును ఈ విధంగా క్రోడీకరించాడు:

> రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియునగునని చెప్పుదురు (ద్వితీయోపదేశకాండము 29:29).

రెండు విధములైన విషయములు ఇక్కడ పరిగణనలో ఉన్నవని గమనించండి. ఒక ప్రక్క, మోషే "రహస్యములు"ను గూర్చి మాట్లాడాడు. దేవుడు మానవాళికి బయలుపరచనటువంటి సంగతులు ఇవి, కేవలము ఆయనలో మాత్రమే ఉంచుకొనే జ్ఞానము ఇది. నిజానికి, రహస్యములై, బయలుపరచని సంగతులు పరిధికి మించినవిగా ఉంటాయని ఎల్లప్పుడు మనము జ్ఞాపకము ఉంచుకోవాలి.

అదే సమయములో, మన నుండి దేవుడు రహస్యములను దాయుచున్నాడని మాత్రమే మోషే చెప్పలేదని గమనించండి. కొన్ని సంగతులు "బయలుపరచబడినవి" అని కూడా అతడు అన్నాడు. అనగా, దేవుడు ఆయన వాక్యములో వాటిని బయలుపరచాడు. మరియు మోషే చెప్పినట్లుగా, ఈ బయలుపరచబడిన సంగతులు "యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియు"నైయున్నవి. వేరొక విధంగా చెప్పాలంటే, విశ్వసించాలని మరియు ఆయన బయలుపరుస్తున్నదానిని హృదయపూర్వకంగా హత్తుకొనియుండాలని దేవుడు కోరుతున్నాడు. మరియు ఆయన బయలుపరచినదానిని చెప్పడం అనేది చట్టబద్ధమైనదేనని ఈ సత్యము చూపుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అగోచరతను గూర్చిన సిద్ధాంతములో నుండి వచ్చే సవాళ్లతోబాటుగా, ఆధునిక శాస్త్రీయ హేతువాదముచే కూడా వేదాంతపరమైన ప్రతిపాదనల చట్టబద్ధత సవాలు చేయబడుతుంది.

## ఆధునిక శాస్త్రీయ హేతువాదము

ఆధునిక శాస్త్రీయత శతాబ్దాలుగా పరిగణింపబడుతున్నా గడిచిన రెండు శతాబ్దములలో, వేదాంతశాస్త్రము అనునది మిథ్యాశాస్త్రము లేదా నకిలీశాస్త్రము అని వాదిస్తూ అనేక ఆలోచనా ధోరణులు వచ్చాయి. క్రమబద్ధ వేదాంతపండితులు నిష్పక్షపాతమైన సత్యమునే చెప్తున్నారని చెప్పుకోవచ్చు కాని అది కేవలము ఒక నేపమే అవుతుంది అని దీని అర్థముగా ఉంది. ఆధునిక శాస్త్రములలో, ఒక విషయము యొక్క సత్యమును మనము తెలుసుకోవాల్సినప్పుడు, మనము పరికల్పనలను ఏర్పరుస్తాము మరియు ఆ పరికల్పనలను అనుభావిక ధృవీకరణకు లోను చేస్తాము. ఈ ప్రత్యక్ష లేదా పరోక్షమైన అనుభావిక ధృవీకరణ పరీక్షను ఒక పరికల్పన తట్టుకొని నిలబడితే, అప్పుడు దానిని వాస్తవిక సత్యముగా అంగీకరిస్తాము. వేదాంతపరమైన ప్రతిపాదనలు ఈ విధమైన పరీక్షకు లోనుకాబడలేవు అని శాస్త్రజ్ఞులు వెంటనే చెప్పేస్తారు.

కాగా, కనీసం ఒక కోణములోనైనా ఇది వాస్తవమే అని మనము ఒప్పుకోవలసి ఉంటుంది. మనము పరిశోధనా నాళికలో ఒక ద్రవమును ఉంచి దాని లక్షణములను అధ్యయనం చేయవచ్చు, కాని దేవుడు నిజముగా త్రియేకుడేనా కాదా అని చూచుటకు ఎవరు కూడా దేవుని పరిశోధనా నాళికలో పెట్టలేరు. వస్తువుల యొక్క పరిమాణమును కొలచుటకు మనము పరికరములను ఉపయోగించవచ్చుగాని, నిజముగా దేవుడు కాలపరిమితిలేనివాడే అని కొలచుటకు ఎటువంటి పరికరము కూడా లేదు. ఈ కారణము చేత, వేదాంతపండితులు కళాకారులు మరియు కవుల వలె, తమ భావాలను, ధార్మికమైన అంతర్ దృష్టిని మరియు మనోభావాలను చూపించగలిగేవారిలా ఉన్నారని చాలామంది ఆధునిక ప్రజలు వాదిస్తున్నారు. నిష్పక్షపాతమైన వాస్తవములను మాత్రమే వివరిస్తున్నాము అన్నట్లుగా మనము వ్యవహరిస్తే మనలను మనము మరియు ఇతరులను కూడా వెర్రివారిగా చేస్తున్నాము. అయితే వేదాంతపరమైన ప్రతిపాదనలను అనుభావికంగా పరిశీలించడములో ఒక అర్థము ఉంది. మన ఆలోచనలకు అనుకూలంగా మరియు ప్రతికూలంగా ఉన్నట్లుగా ఏ అనుభావిక ఆధారమును లెక్కిస్తామో అది మాత్రమే ప్రాముఖ్యమైనది.

క్రీస్తు యొక్క అనుచరులముగా, ఆయన అనుసరించిన పరిశోధనా ప్రమాణాలను వేదాంతశాస్త్రములో అనుసరించడానికి కూడా మనము కట్టుబడియున్నాము. తన సొంత వేదాంతపరమైన ప్రకటనలను యేసు ఎలా నిర్ధారించుకోగలిగాడు? ఇతరుల వేదాంతపరమైన ప్రతిపాదనలను ఆయన ఎలా పరీక్షించగలిగాడు?

ఖచ్చితముగా ఉండాలంటే, యేసు సాధారణ ప్రత్యక్షతపై ఆధారపడెను; సమస్త విషయములలో దేవుని ప్రత్యక్షత. పరిశుద్ధాత్మ యొక్క ప్రకాశముపై కూడా ఆయన ఆధారపడ్డాడు, మనము కూడా అలానే నేడు ఉండాలి. వేదాంతపరమైన ఆలోచనలను పరీక్షించడానికి పొరపాటుపడని లేఖనములే స్పష్టమైన మరియు అత్యంత అధీకృతమైన మూలములైయున్నవని యేసు బోధించాడు. వేదాంతపరమైన ప్రకటనలను యేసు పరీక్షించాలని అనుకున్నప్పుడు, అనుభావిక ప్రమాణము కొరకు ఆయన లేఖనములకు తిరిగాడు. ఉదాహరణకు, మత్తయి 15:7లో పరిసయ్యుల యొక్క వేషధారణను

యేసు సవాలుచేసినప్పుడు, లేఖనములను చూపుతూనే వారిని సవాలుచేసాడు. అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> "వేషధారులారా! . . . యెషయా మిమ్మునుగూర్చి ప్రవచించిన మాట సరియే అని వారితో చెప్పి" (మత్తయి 15:7)

స్వయానా దేవునినే యేసు పరిశోధనా నాళములో పెట్టలేదు గాని, వేదాంతపరమైన ఆలోచనలను మాత్రము ఆయన పరీక్షించాడు. లేఖనము యొక్క అనుభావిక ప్రమాణముతో జాగ్రత్తగా పరిశీలిస్తూ వేదాంతపరమైన ప్రతిపాదనలను ఆయన కొలిచాడు. క్రీస్తు అనుచరులముగా, ఎటువంటి అనుభావిక ధృవీకరణ లేకుండా దేవుని గూర్చిన ఆలోచనలను వేదాంతశాస్త్రము ప్రతిపాదిస్తుంది అనే నిందను మనము అంగీకరించకూడదు. క్రైస్తవుని కోణములో నుండి చూస్తే, క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క ప్రకటనలు ధార్మికమైన మనోభావాల వ్యక్తీకరణలకంటే మిన్నయైనవి. లేఖనము అనబడే అనుభావిక పరిశోధన ద్వారా అవి నిరూపించబడతాయి లేదా రద్దుచేయబడతాయి.

వేదాంతపరమైన ప్రతిపాదనలు అనగా ఏమిటి మరియు వేదాంత సత్యాలను వ్యక్తపరచుటకు చట్టబద్ధమైన మార్గాలు ఎలా ఉన్నాయో మనము తెలుసుకొనిన మీదట, మూడవ పరిగణనను మనము చూడాలి: క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటలో వాటి యొక్క స్థానము.

## స్థానము

మునుపటి పాఠములలో, మధ్యయుగపు వేదాంతపండితులు అరిస్టాటిల్ తత్వశాస్త్రముతో ప్రభావితులై అనుసరించిన అనేకమైన ప్రాధాన్యతలను ప్రొటెస్టెంట్ క్రమబద్ధ వేదాంతశాస్త్రము కూడా అనుసరిస్తుందని మనము చూచాము.

ఫలితముగా, క్రమబద్ధమైన వేదాంతశాస్త్రమును నిర్మించుటకు నాలుగు ప్రధాన అడుగులు అవసరమైయున్నాయి: సాంకేతిక పదాల ఏర్పాటు, ప్రతిపాదనల ఏర్పాటు, సైద్ధాంతిక ప్రకటనలు, మరియు నమ్మకాల సమగ్ర వ్యవస్థ. ఇప్పుడు, ఈ విధంగా మాట్లాడడం అనేది కొంతమేర కృత్రిమంగానే ఉంటుంది అని మనం జ్ఞాపకముంచుకోవాలి. అన్ని సమయములలో ఈ అడుగులన్నిటిలో కూడా క్రమబద్ధీకులు పాలుపంచుకుంటారు. కాని స్పష్టత కొరకు, ఈ ప్రయత్నములోని అత్యంత సులువైన విషయాల నుండి సంక్లిష్టమైన విషయాలకు కదులుచున్న ఒక ప్రక్రియగా దీనిని గూర్చి ఆలోచించుట సహాయపడుతుంది.

కనీసస్థాయిలో, క్రమబద్ధ వేదాంతశాస్త్రమునకు ప్రధానమైన నిర్మాణపు బండలను ఈ వేదాంతపరమైన సాంకేతిక పదాలే అందిస్తాయి. జాగ్రత్తగా నిర్వచించబడని అంత్యప్రత్యయముతో ఒక మంచిదైన క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించడం చాలా కష్టం. ఈ విధానములో రెండవ అడుగు ప్రతిపాదనలను ఏర్పరచడం. క్రమబద్ధతలకు ఈ సాంకేతిక పదములు అనునవి పునాది బండలుగా ఉన్నాయని మనము భావిస్తే, ఆ సాంకేతిక పాదములపై మరింత విపులంగా వివరించే వరుసల క్రమంగా ఈ ప్రతిపాదనలను గూర్చి సరిగా ఆలోచించవచ్చు. దేవుని గూర్చిన మరియు ఆయనతో అనుబంధములోని సృష్టిని గూర్చిన ప్రకటనలు చేయడం ద్వారా క్రమబద్ధ వేదాంతపండితులు ఈ బండల వరుసలను సృష్టిస్తారు. ప్రతిపాదనలను బండరాళ్ల వరుసలుగా మనము ఆలోచించినట్లయితే గనుక,

అప్పుడు సైద్ధాంతిక ప్రకటనలను ఈ ప్రతిపాదనల వరుసల నుండి నిర్మించబడిన గోడల్లోని భాగాలుగా కాని లేదా గోడల మొత్తముగా కాని వివరించవచ్చు. మరియు ఆఖరుగా, సైద్ధాంతిక ప్రకటనల నుండి పూర్తి నిర్మాణమును వేదాంతపండితులు నిర్మించుటను ఈ విధమైన వేదాంతశాస్త్ర విధానము సూచిస్తుంది. క్రమబద్ధ వేదాంతశాస్త్ర నిర్మాణములో ఈ ప్రతిపాదనలు కలిగియున్న ప్రధాన స్థానమును ఈ సారూప్యత సూచిస్తుంది – క్రమబద్ధ వేదాంతశాస్త్రము అని పిలువబడు ఒక సంపూర్ణ భవంతిలో భాగము అయ్యేవిధంగా జాగ్రత్తగా పరచబడిన బండరాళ్ల వరుసలు అవి.

ఉదాహరణకు, "త్రిత్వములో యేసు రెండవ వ్యక్తి" అనే వాక్యమును తీసుకోండి. ఈ ప్రకటన కనీసం రెండు సాంకేతిక పదములను కలిగియుంది: "వ్యక్తి" మరియు "త్రిత్వము" అనేవి. కానీ ఈ పదములను మరియు సంబంధిత భావాలను ఈ ప్రతిపాదన పొంతనలేనివిగా వదలదు, కానీ యేసును గూర్చిన సూటియైన వాస్తవిక ప్రకటనలోనికి అవి తీసుకొనిరాబడ్డాయి. ఇప్పుడు, ఇవి మరియు ఇతర ప్రతిపాదనల నుండి, త్రిత్వమును గూర్చిన పూర్తిస్థాయి సిద్ధాంతమును నిర్మించుటకు క్రమబద్ధ వేదాంతపండితులు పూనుకుంటారు. మరియు త్రిత్వమును గూర్చిన సిద్ధాంతము దేవుని గూర్చిన సిద్ధాంతములో భాగమైయున్నది, మరియు ఇది సంపూర్ణ క్రైస్తవ వేదాంతశాస్త్ర వ్యవస్థ యొక్క భవంతిలో గోడగా ఉంది.

క్రమబద్ధ వేదాంతపండితులు వేదాంతశాస్త్రమును గూర్చి చర్చించునప్పుడు లేదా వ్రాయునప్పుడు, వారు అన్ని విధములైన అలంకారిక ప్రశ్నలను అడుగుతుంటారు అనేది జ్ఞాపకముంచుకోవడం మంచిది. వారు ఆలోచనలను ప్రతిపాదించి వాటికి ఆధారముతో మద్దతు చూపుతారు. ఇతరుల ఆలోచనలకు వారు మద్దతిచ్చి వాటిని పరీక్షిస్తారు. వారు అలంకారిక ప్రశ్నలు అడుగుతారు. ఆ ఆలోచనల చారిత్రిక పురోగతిని జాడతీస్తారు. వారు ప్రేరణలను ఎత్తిచూపి వివిధ ఆలోచనల భావార్థక మరియు అభావార్థక పర్యవసానములను చూపుతారు. సుదీర్ఘమైన అలంకారిక ప్రశ్నల అమరిక వారి వ్రేళ్ల మీదనే ఉంటుంది. కానీ, వేదాంతపరమైన ప్రతిపాదనలు క్రమబద్ధతలలో మనము కనుగొనే అన్ని వివరణలను, వాదనలను, ప్రతివాదనలను మరియు ఒప్పంద పద్ధతులను కలిగియుంటాయి. మరియు క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించు క్రమములో ఒక అవసరమైన భాగమును ఇవి ఏర్పరచుతాయి.

క్రమబద్ధతలలోని ప్రతిపాదనలపై మనకు ఇప్పుడు ఒక సాధారణమైన ధోరణి కలిగినది గనుక, మన రెండవ ప్రధాన అంశమునకు తిరుగుదాము: వేదాంతపరమైన ప్రతిపాదనల ఏర్పాటు. తమ తమ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు సహాయపడే వేదాంతపరమైన ప్రతిపాదనలను క్రమబద్ధ వేదాంతపండితులు ఎలా ఏర్పరచుతారు?

## నిర్మాణము

ప్రతిపాదనలను సృష్టించుటకు అనుభవజ్ఞులైన వేదాంతపండితులు అనుసరించు విధానములు చాలా సంక్లిష్టమైనవిగా ఉన్నాయి. కాబట్టి, అవి ఎలా సృష్టించబడ్డాయో మనము చూస్తుండగా, మన చర్చ కొంతమేర కృత్రిమంగానే ఉంటుంది అనే విషయాన్ని మదిలో ఉంచుకోవాలి. అయినప్పటికీ, ఈ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విధానాలలోని ప్రాముఖ్య అంశాలలో కొన్నింటిని మనము చూపుతాము, మరియు ఇవి మరింత బాధ్యతగా క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు మనకు సహాయపడతాయి.

మనము రెండు ప్రధాన దిశలలో చూస్తాము. మొదటిగా, క్రమబద్ధీకులు తత్వశాస్త్రముతో వ్యవహరించు విధానములో ఏర్పడే ప్రతిపాదనలను చూద్దాము. మరియు రెండవదిగా, పరిశుద్ధ గ్రంథము నుండి క్రమబద్ధీకులు ప్రతిపాదనలను ఏర్పరచే విధమును క్షుణ్ణంగా చూద్దాం. క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని అనేక ప్రతిపాదనలు నిజానికి తత్వశాస్త్రము నుండే వస్తాయి అనే విషయాన్ని మొదటిగా మనము గమనించాలి.

## తాత్విక పరస్పరములు

సంఘపితరుల కాలములో, నవీన-ప్లాటోవాదము యొక్క అనేక భావనలు లేఖనములకు కూడా అన్వయింపబడతాయి అని అనేకమంది వేదాంతపండితులు నమ్మారనే విషయాన్ని మునుపటి పాఠం నుండి మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. కాబట్టి, ఆ తత్వశాస్త్రము ధోరణిలోనే వారు తమ నమ్మకాలను వ్యక్తపరచారు. మధ్యయుగంలో, అరిస్టాటిల్ యొక్క తత్వశాస్త్రము లేఖనములకు అనేకమైన ప్రత్యేక మార్గాలలో అన్వయింపబడుతుంది అని క్రైస్తవ పండితులు అనేకులు నమ్మారు. కాబట్టి, వారు చెప్పిన అనేక సంగతులు అరిస్టాటిల్ యొక్క ఆలోచనలచే మలచబడ్డాయి. మరియు ప్రొటెస్టెంట్ క్రమబద్ధ వేదాంతశాస్త్రములో కూడా, మంచికైనా చెడుకైనా, ప్రాముఖ్యమైన ధోరణులను అనేకమైన ఆధునిక తత్వశాస్త్రములు అందించాయి. ఫలితముగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో అగుపడే అనేక ప్రకటనలు తాత్విక చర్చల నుండి వచ్చినవే.

ఇప్పుడు, అనేకమైన ప్రతిపాదనలు ఇట్టి తాత్విక మూలాలు కలిగి ఉన్నాయి అనే విషయాన్ని గమనించి మనము జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే లేఖనములు తత్వశాస్త్రమును గూర్చి హెచ్చరిక చేస్తూనే వాటిని ప్రయోగించమని ప్రోత్సహిస్తున్నాయి.

ఒక ప్రక్కన, 1 కొరింథీయులకు 1:20 వంటి వచనములకు వినాలి, అక్కడ పౌలు క్రైస్తవేతర తత్వశాస్త్రమును వెక్కిరించాడు:

> జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను? ఈ లోకపు తర్కవాది యేమయ్యెను? ఈలోక జ్ఞానమును దేవుడు వెఱ్ఱితనముగా చేసియున్నాడు గదా? (1 కొరింథీయులకు 1:20)

క్రైస్తవ వేదాంతశాస్త్రమునకు మరియు క్రైస్తవేతర తత్వములకు మధ్యగల వ్యత్యాసమును క్రైస్తవ వేదాంతపండితులు గుర్తుంచుకోవడం చాలా అవసరం.

కానీ అదే సమయంలో, అపొస్తలుల కార్యములు 17:27-28 వచనములలో పౌలు క్లియన్తస్ మరియు అరాటస్ అనే గ్రీకు తాత్విక కవుల మాటలనుండి ఉల్లేఖించడం ద్వారా తాత్విక ఆలోచనల ప్రయోగమును గూర్చి ఒక భావార్థకమైన వైఖరిని వెల్లడి చేసాడు.

> మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు (అపొ. కా. 17:28).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రమాదములను గూర్చి మనము కొంత జాగ్రత్త వహించవలసియున్నప్పటికీ, క్రైస్తవ వేదాంతపండితులు వివిధమైన తత్వములతో పరస్పరం సంబోధించడం అనేది సరియైనదే అని ఈ వాక్యము వెల్లడి చేస్తుంది. పౌలు ఏథెన్సు పట్టణములో ఉన్నప్పుడు చేసినట్లుగా తాత్విక చర్చల నుండి వెడలే వేదాంతపర ప్రకటనలను ఇముడ్చుకోవడం అనే విషయంలో కూడా వారు సరైన పనినే చేస్తున్నారు.

ఈ తాత్విక మూలాల విషయములో మనము జాగ్రత్త వహించవలసియున్నను, క్రమబద్ధతలలో వేదాంత ప్రతిపాదనలకు బైబిలు అనేది చాలా ప్రాముఖ్యమైన వనరు. ఈ కారణము చేత బైబిలు బోధించు దానినుండి క్రమబద్ధీకులు ఎట్లు తమ వేదాంత ప్రకటనలను ఏర్పరుచుకొంటున్నారో అనే విషయముపై మనము ప్రత్యేక దృష్టి ఉంచాలి.

## లేఖనము యొక్క అనువాదము

ఈ ఉద్దేశము కొరకు, మనము మూడు దిశలలో చూస్తాం: మొదటిగా, ఈ విషయములో క్రమబద్ధీకులు ఎదుర్కొన్న సవాళ్లను ముందుగా పరిశీలిద్దాం. రెండవదిగా, "వాస్తవికతల క్షయకరణ" అని మనము పిలిచే ఒక విధానము ద్వారా ఈ సవాళ్లలోని ఒక కోణమును ఎలా క్రమబద్ధీకులు ఎలా అందుకుంటారు అనేది చూస్తాము. మూడవదిగా, ఈ సవాళ్లలోని మరొక కోణమును క్రమబద్ధీకులు "వాస్తవికతల సమాకలనము" ద్వారా అందుకుంటారు అనేది అన్వేషిస్తాము. మొదటిగా బైబిలు నుండి క్రమబద్ధీకులు ప్రతిపాదనలను ఏర్పరచుకొనుచుండగా ఎదుర్కొనే సవాళ్లను ఒకసారి చూద్దాం.

### సవాళ్లు

క్రమబద్ధతలను వేదాంతశాస్త్ర విద్యార్థులు మొదటిగా చదవడం ఆరంభించినప్పుడు పరిశుద్ధగ్రంథము నుండి వేదాంతపరమైన ప్రతిపాదనలను సృష్టించడం అనేది చాలా సులువైన విషయం అని వారు భావిస్తుంటారు. కేవలము బైబిలు ఏమి చెప్తుందో దానిని మనము తిరిగి చెప్తే సరిపోతుంది అని వారు అనుకుంటారు. కొన్ని సార్లు ఇది నిజమే ఎందుకంటే బైబిలులో కూడా కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయి, కానీ అనేకమైన ప్రాముఖ్య సవాళ్లు కూడా ఉన్నాయి.

మానవుని పరిమితులు మరియు పాపము యొక్క పర్యవసానములతో పాటుగా, వేదాంత ప్రతిపాదనలను ఏర్పరచడానికి లేఖనములు కనీసం రెండు సవాళ్లు కలిగియున్నాయి. బైబిలులో ఉన్న సాహిత్య రకముల వలన ఒక సమస్య తలెత్తుతుంది. మరియు రెండవ సవాలు బైబిలులోని సిద్ధాంతముల అమరిక వలన తలెత్తుతుంది. లేఖనములలోని సాహిత్య రకముల వలన క్రమబద్ధీకులు ఎదుర్కొంటున్న కష్టాలను మొదటిగా పరిగణించండి.

ఒకే విధమైన సాహిత్యమును మరలా మరలా పునరావృతము చేస్తున్న చదునైన సాహిత్య పీఠము కాదు బైబిలు. కానీ, బైబిలు ఆద్యంతం అనేకమైన సాహిత్యరకాలు ఉంటాయి మరియు ఒకదానితో మరొకటి లెక్కలేని విధానాలలో సంబంధం కలిగి కూడా ఉంటాయి. కథనము, చట్టము, పద్యభాగం, ప్రవచనం, పత్రిక అనే వాటి మిశ్రమము బైబిలులో ఎక్కువగా ఉంది, ఇవి కొన్ని రకాలు మాత్రమే. సమగ్రమైన ఈ సాహిత్యరకములలోనే వివిధములైన భావాలు ఇంకా ఉన్నాయి: ప్రకటనలు, ఆజ్ఞలు, ప్రశ్నలు, ఫిర్యాదులు, ప్రోత్సాహకాలు, ఆశ్చర్యార్థకాలు, ఉల్లేఖనాలు, జాబితాలు, కట్టడలు, బిరుదులూ, సాంకేతిక నిర్దేశాలు, సంతకాలు ఇలా చాలా ఉన్నాయి. ఈ జాబితా అలా కొనసాగుతూనే ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు ఈ రకాలతోనే లెక్కలేని భాషాభాగాలు మరియు ఇతర సాహిత్య సూక్ష్మభేదాలు వివిధ మార్గాలలో లేఖనములకు కమ్మదనమునిస్తున్నాయి. ఈ గొప్ప సాహిత్య రకములు వేదాంతపరమైన ప్రతిపాదనల ఏర్పాటును చాలా క్లిష్టతరము చేస్తాయి.

కేవలము ఒకే సూటియైన ప్రతిపాదనను కలిగి, ఒక వేదాంత సత్యము తరువాత మరొక సత్యమును ఊరకే పొందుపరుస్తున్న ఒక పుస్తకముగా బైబిలును గూర్చి ఒక్క క్షణము ఆలోచించండి. ఇదే గనుక నిజమైతే, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో బైబిలును వినియోగించడం అనేది చాలా సునాయాసం అవుతుంది. కాని, లేఖనము అలా లేదు గదా; అది సాహిత్యపరంగా భిన్నత్వం కలిగి ఉంది.

గొప్ప సాహిత్య భేదములతో క్రమబద్ధ వేదాంతపండితులు తమ వేదాంతమును వ్యక్తపరచుటకు మొగ్గు చూపుతున్నారు అని ఒకసారి ఊహించండి. వారి వేదాంతశాస్త్రాలు పద్యములతో, కథనములతో, ఆజ్ఞలతో, పత్రికలతో, సణుగులతో, భాషాభాగాలతో మరియు మున్నగువాటితో నిండుకొని ఉండడం ఊహించండి. ఇలా జరిగితే, మరొకసారి లేఖనమును మరియు క్రమబద్ధతలను సమర్పించడం అనేది ఒకదానితోనొకటి చక్కగా అమర్చబడుతుంది. కానీ, ఇలా కూడా లేదు పరిస్థితి.

వాస్తవము ఏమంటే బైబిలు అనేది సాహిత్యపరంగా భిన్నంగా ఉంది, కానీ బైబిలు యొక్క బోధను దాదాపు ప్రతిపాదనలలోనే క్రమబద్ధీకులు వ్యక్తపరుస్తున్నారు. ఫలితంగా, బైబిలులో వారు ఎదుర్కొంటున్న అనేకమైన మునుపటి సాహిత్య రకాలను కుదించి ప్రత్యేకమైన ఒక భావవ్యక్తీకరణగా క్రమబద్ధీకులు దానిని మలచాల్సి ఉంటుంది. క్రమబద్ధ వేదాంతపండితులు ఎదుర్కొంటున్న అత్యంత గొప్పదైన సవాళ్లలో ఈ భేదము అనేది ఒకటి.

క్రమబద్ధ వేదాంతపండితులకు లేఖనము అందిస్తున్న రెండవ సవాలు ఏమంటే దాని సిద్ధాంతాలను అది అమర్చే లేదా అమర్చకుండా అలానే ఉంచే పద్ధతి. ఒకమాటలో చెప్పాలంటే, సంపూర్ణమైన వివిక్త భాగాలలో ప్రత్యేక అంశాలను లేఖనాలు చర్చించడం లేదు. కానీ, ఒకే అంశము చాలాసార్లు ముక్కలుముక్కలుగా అక్కడక్కడ బైబిలు మొత్తములో చర్చించబడింది. లేఖనము యొక్క ఈ లక్షణము కూడా క్రమబద్ధ వేదాంతపండితులను సవాలు చేస్తుంది.

ఈ విషయములో బైబిలు వేరేగా ఉన్నదని ఊహించండి. ఒకే సమయములో ఒకే సిద్ధాంతమును గూర్చి మాత్రమే అది చర్చిస్తుంది అనుకోండి. క్రమంగా ఒకే అంశమును, క్షుణ్ణంగా చర్చించి ఆ తరువాత తదుపరి అంశమునకు బైబిలు వెళ్తుంది అనుకోండి. ఇదే గనుక జరిగితే, బైబిలు లోని ప్రతి భాగమును క్రమబద్ధ వేదాంతపండితులు చదివి సునాయాసంగా ఆ సదరు భాగముపై ఆధారపడి వేదాంతపరమైన ప్రకటనలను ఏర్పరచుకోగలుగుతారు. కాని వాస్తవానికి, దాని వేదాంత అంశాలను బైబిలు ఈ విధంగా అందించుటలేదు.

లేదా క్రమబద్ధ వేదాంతపండితులు తక్కువ క్రమాన్నే కలిగియున్నారు, ఒక సమయములో విషయమును గూర్చి కొద్దిగా మాత్రమే చెప్తున్నారు అని అనుకోండి, మరియు మొదటి సిద్ధాంతము యొక్క రెండవ చిన్న భావాన్ని చర్చించేదానికి ముందు ఇతర సిద్ధాంతములను ముక్కలుముక్కలుగా చర్చించి ఆ తరువాత ప్రధాన సిద్ధాంతమునకు వెళ్తున్నారు అనుకోండి. ముక్కలుముక్కలుగా విషయాన్ని చర్చించుటలో వారు సంతృప్తిచెందితే, అప్పుడు లేఖనములతో పనిచేయడం వారికి బహుశ సులువౌతుందేమో.

కాని నిజానికి, క్రమబద్ధీకులు చేయాలనుకొంటున్నది ఇది కాదు. లేఖనముల యొక్క బోధలను సాధ్యమైనంత వరకు సంపూర్ణంగా మరియు క్రమంగా సమర్పించాలనేదే వారి ఆశ. ఫలితంగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనములలోని అన్ని స్థలాల నుండి సమాచారమును కలుపుటకు వారు కష్టపడి పనిచేయాల్సి ఉంటుంది.

వేదాంతపరమైన అంశముల కోణాలను లేఖనము వివిధ విధాలలో వివిధ స్థలాలలో స్పృశిస్తుంది మరియు వేదాంతమును సమర్పించునట్టి బైబిలు యొక్క ఈ లక్షణము క్రమబద్ధ వేదాంతపండితులకు మరొక గొప్ప సమస్యగా ఉంది.

లేఖనముతో పనిచేయుచుండగా క్రమబద్ధీకులు ఎదుర్కొంటున్న రెండు సవాళ్ళను ఇప్పుడు మనము చూసియున్నాము గనుక, వాస్తవికతల క్షయకరణ అనే క్రమము వైపు మన దృష్టిని మళ్లించుదాము. బైబిలులోని సాహిత్య భిన్నత్వమును అధిగమించుటకు క్రమబద్ధీకులు ప్రయోగించిన వ్యూహము ఇది.

## వాస్తవికత క్షయకరణము

సుళువైన పదాలలో:

> బైబిలులోని వాక్యభాగాలు బోధిస్తున్న వేదాంతపరమైన వాస్తవాలపై దృష్టి నిలుపుతూ, మరియు ఇదే వాక్యభాగములోని ఇతర కోణములను ప్రక్కనపెట్టే ప్రక్రియనే వాస్తవికతల క్షయకరణము అంటాము.

సాధారణముగా మానవ భాషలో జరుగుతున్నట్లుగా, బైబిలులోని వాక్యభాగాలు తమ చదవరులపై విభిన్నములైన ప్రభావములు చూపునట్లు రూపించబడ్డాయి. అవి తెలియజేసాయి, ప్రేరేపించాయి, నిందించాయి, పురికొల్పాయి, ఆదేశించాయి, ప్రోత్సహించాయి, నిరుత్సాహపరచాయి, ఆనందం కలుగజేసాయి, కలవరపెట్టాయి, సరిదిద్దాయి, శిక్షణ ఇచ్చాయి, సులభతరం చేసాయి, ఆశీర్వదించాయి, శపించాయి, ఆలోచనలను రేకెత్తించాయి, మరియు ఇలా అనేక విషయములను చేసాయి. బైబిలులోని అన్ని వాక్యభాగాలూ ఈ పైనివాటినన్నిటినీ, ఎల్లవేళలా మరియు సమానమైన ఉద్ఘాటనతో చేయుటకు రూపించబడలేదు, కానీ ప్రత్యేకమైన పరిమాణములో ఉన్న ప్రతియొక్క బైబిలు వాక్యభాగము వివిధమైన ప్రభావములు కలిగించునట్లుగా రూపించబడింది.

కానీ క్రమబద్ధ వేదాంతపండితులు తమ దృష్టిని ప్రత్యేకంగా కాకపోయినా ప్రధానంగా లేఖనములో బోధింపబడిన వేదాంత సత్యాలుపై నిలుపుతారు. వేరొక మాటలలో చెప్పాలంటే, క్రమబద్ధీకులు వారి ఏకాగ్రతను వాస్తవిక పరిగణనలకు మాత్రమే అందుబాటులో ఉంచుతారు, కాగా బైబిలు వాక్యములోని ఇతర లక్షణాలు అధికముగా గుర్తింపబడకుండానే ఉంటాయి.

ఇప్పుడు, దాని వాస్తవాలకు కుదించునట్టి ప్రక్రియ అనేది, బైబిలు వాక్యభాగాలు వాస్తవిక ప్రకటనలను చేయుటకు ప్రధానంగా రూపించబడినప్పుడు లేఖనమును సాధారణంగా సూటిగా ఉంటుంది. ఈ పరిస్థితులలో, బైబిలు వాక్యభాగములో ఉంచబడిన వ్యక్తమైన మరియు అవ్యక్తమైన సత్యాలను క్రమబద్ధీకులు సుళువుగా గమనిస్తారు, మరియు వారి చర్చలకు సంబంధించిన సత్యాలపై మాత్రమే దృష్టిస్తారు.

సత్యాలపై దృష్టి పెట్టు వాక్యభాగముగా 2 తిమోతి 3:16ను ఉదాహరణగా తీసుకోండి. అక్కడ పౌలు చెప్పాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16)

ఇప్పుడు, సమగ్ర నేపథ్యంలో, బైబిలును గూర్చిన సత్యాల పట్టీలా ఉండుటకు మాత్రమే గాక మరి ఎక్కువగా ఉండుటకు ఈ వచనము రూపించబడినదని మనము చెప్పగలము. లేఖనములకు జాగ్రత్తతో కూడిన శ్రద్ధను ఇచ్చునట్లు తిమోతికి ప్రేరణ కలిగించడానికి ఈ వచనమును పౌలు దీని ముందు ఉన్న సందర్భానికి జోడించాడు. తక్కువలో తక్కువగా చూస్తే, లేఖనములపట్ల తనకుగల సమర్పణలను పునరుద్ధరణ చేసుకొనుటకు తిమోతిని ప్రోత్సహించుటకు మరియు ప్రేరేపించుటకు ఈ వచనము రూపించబడినది. కానీ ఈ సంక్లిష్టమైన రూపమును గూర్చిన ప్రధాన కోణము అనేక స్పష్టమైన వేదాంత ప్రకటనలను చేయడానికి ఇవ్వబడింది. ఈ వాస్తవికమైన వేదాంత ప్రకటనలయందు ఆసక్తి కలిగియున్నారు గనుక ఈ వాక్యభాగమును క్రమబద్ధ వేదాంతపండితులు ఎక్కువగా వినియోగించుకుంటున్నారు.

ఈ వాక్యములోని స్పష్టమైన సత్యాలను ఒక సార్వత్రికమైన మరియు నిశ్చయాత్మకమైన ప్రతిపాదనల పరంపరలో క్రోడీకరించవచ్చు: "లేఖనములన్నియు దైవావేశమువలన కలిగినవి." "లేఖనములన్నియు ఖండించుటకు ప్రయోజనకరమై ఉన్నవి." "లేఖనములన్నియు తప్పుదిద్దుటకు ప్రయోజనకరమై ఉన్నవి." "లేఖనములన్నియు శిక్షచేయుటకు ప్రయోజనకరమై ఉన్నవి." ఈ వచనముచే స్పష్టంగా సంబోధించబడిన వాస్తవిక పరిగణనలను ఈ ప్రతిపాదనలు ప్రతిబింబిస్తున్నాయి.

ఈ స్పష్టమైన ప్రకటనలతో పాటుగా, క్రమబద్ధీకులకు ఆసక్తిని కలిగించునటువంటి అనేకమైన అవ్యక్త ప్రకటనలను కూడా ఈ వచనము హేతుబద్ధముగా చెప్తుంది. ఉదాహరణకు, దేవుడు తన చిత్తమును తెలపాలని ఆశిస్తున్నాడు అని చెప్పడం సరియైనదే. లేఖనముల పట్ల ఆసక్తిని చూపుట అనేది పరిశుద్ధపరచబడుటకు చాల ప్రాధాన్యం అని కూడా ఈ వాక్యము చెప్తుంది. పాతనిబంధనలోని వాక్యములను గూర్చి మాత్రమే పౌలు ప్రత్యేకముగా ఇక్కడ చెప్పినప్పటికీ, క్రొత్తనిబంధన లేఖనములు కూడా ప్రేరేపితమైనవి మరియు ఈ విధాలలో ప్రయోజనకరమైనవే అని ఆయన చెప్తున్నాడు.

ఈ స్పష్టమైన మరియు అవ్యక్తమైన వేదాంత సత్యములను విశదపరచిన తరువాత, అనేకమైన వేదాంత అంశాలను పరిగణించునప్పుడు వాటిని వివరించుటకు మరియు సమర్థించుటకు కూడా ఈ సత్యాలను క్రమబద్ధీకులు ఉపయోగించగలుగుతారు. మీరు ఊహించగలుగుతున్నట్లుగా, సిద్ధాంతమును గూర్చిన ప్రకటనలకు మద్దతు తెలుపుటకు క్రమబద్ధ వేదాంతశాస్త్రములో తరచు ఈ వాక్యము కనబడుతుంది.

ఉదాహరణకు, రాబర్ట్ రేమండ్ రచించిన *క్రమబద్ధ వేదాంతశాస్త్రము* రెండవ అధ్యాయములో లేఖనములు పొరపాటులేనివి అనే తన వాదనకు మద్దతుగా ఆయన 2 తిమోతి 3:16ను సూచించాడు. అక్కడ ఆయన ఈ విధంగా వ్రాసాడు:

> బైబిలు రచయితల ద్వారా ప్రేరేపణతో మానవులకు దేవుడు ఇచ్చిన లిఖితపూర్వక దేవుని వాక్యము పొరపాటులే లేనిది అని బైబిలు రచయితలు చెప్తుంటారు.

క్రమబద్ధతలలో ఈ వచన ప్రయోగము ఈ విధంగా ఉంటుంది అనుటకు ఈ పై వాక్యమే ఆధారమైయున్నది. కానీ 2 తిమోతి 3:16లో బోధించిన స్పష్టమైన మరియు అవ్యక్తమైన వేదాంత సత్యములు ఇతర సంప్రదాయ వేదాంత అంశాలను కూడా ప్రస్తావిస్తాయి. ఉదాహరణకు, దేవుడు తన్నుతాను మానవాళికి బయలుపరచుకొన్నాడు గనుక దేవుడు కరుణామయుడు అనుటకు ఆధారముగా ఈ వాక్యభాగమును సరియైన వేదాంతశాస్త్ర పరిభాషలో చెప్పవచ్చు. సంఘములో లేఖన పఠనం మరియు బోధ అనేవి కృప పొందుటకు సాధకములు అనే విషయాన్ని స్థాపించుటకు వారు ఈ వాక్యమును సంఘమును గూర్చిన సిద్ధాంతములో కూడా వాడగలరు. బైబిలులోని ప్రవచనముల యొక్క వాస్తవికతను స్థిరపరచుటకు వారు ఈ వచనమును అంత్యదినములను గూర్చిన సిద్ధాంతములో కూడా వాడగలరు. ఇలా అనేకమైన సాధ్యతలు ఉన్నాయి.

వేదాంతపరమైన ప్రతిపాదనలను పోలియున్న బైబిలు వాక్యభాగాలతో, వాస్తవికతల క్షయకరణ అనే ప్రక్రియ చాలా సులువుగా ఉంటుంది. దేవుడు సమస్తమును సృజించాడు అని ఆదికాండము 1:1లో మనము చదివినప్పుడు, దేవుడు సృష్టికర్త అనే విషయాన్ని గమనించడం కష్టం కాదు. దేవుని యెదుట సెరాపులు "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని గానప్రతిగానములు చేశాయని యెషయా 6:3లో చదివినప్పుడు, దేవుడు పరిశుద్ధుడు అని చెప్పడం చాలా తేలిక. క్రియలమూలముగా కాక విశ్వాసము ద్వారానే మనము నీతిమంతులముగా తీర్చబడుతున్నాము అని రోమీయులకు 3:28లో చదివినప్పుడు, రక్షణశాస్త్రములోని చర్చలోనికి ఈ వాక్యమును మనము తీసికొని రావచ్చు. క్రమబద్ధ వేదాంతశాస్త్రములోనికి సునాయాసంగా తీసుకొనిరాబడగల అనేకమైన ప్రకటనలను లేఖనములోని వాక్యాలు చేస్తున్నాయి. మరియు ఆశ్చర్యం ఏమీ లేకుండా, ఈ విధమైన వాక్యభాగముల నుండి క్రమబద్ధీకులు తరచు రూపిస్తుంటారు.

కాని బైబిలులోని వాక్యభాగాలు వేదాంతపరమైన ప్రతిపాదనలను పోలినవిగా లేనప్పుడు వాస్తవికతల క్షయకరణ అనే ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉంటుంది. ఆదర్శంగా, ఈ పరిస్థితులలో ఈ వాక్యభాగములు బోధించునటువంటి సత్యములను గుర్తించడానికి ఈ వాక్యభాగముల సాహిత్య లక్షణములను గమనించుటకు క్రమబద్ధీకులు మిగుల జాగ్రత్తగా ఉంటారు. వివరించబడిన ఈ సత్యాలను అప్పుడు వారు వేదాంతశాస్త్రములోని తమ చర్చలలో వాడతారు. ఉదాహరణకు, కొన్నిసార్లు సామెతలు తేలికైన వేదాంత ప్రతిపాదనలుగా కనిపిస్తాయి, కాని సామాన్యంగా అవి కాదు. మనము ఈ క్రింది మాటలను చదవగల సామెతలు 23:13-14 వచనములను ఒకసారి చూడండి:

> **నీ బాలురను శిక్షించుట మానుకొనకుము బెత్తముతో వాని కొట్టినయెడల వాడు చావకుండును బెత్తముతో వాని కొట్టినయెడల పాతాళమునకు పోకుండ వాని ఆత్మను నీవు తప్పించెదవు (సామెతలు 23:13-14).**

ఈ సామెత రెండు వాస్తవికమైన ప్రకటనలను చేస్తున్నట్లుగా మొదటి చూపులోనే అనిపిస్తుంది. క్రమశిక్షణగల ఒక బాలుని గురించి చెప్తూ, "వాడు చావకుండును" అని అంటుంది. తన కుమారుని శిక్షించు తండ్రి ఆ కుమారుని "పాతాళమునకు పోకుండ వాని ఆత్మను తప్పించును" అని కూడా ఈ వచనము చెప్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కాని సామెత రూపములో, ఇటువంటి వాక్యములు ఎన్నడును సూటియైన ప్రతిపాదనలు అనబడవు. ఈ వచనములు సూటియైన ప్రకటనలు చేయడం కాని లేదా క్రమశిక్షణ యొక్క ప్రభావమును గూర్చిన ఖచ్చితత్వమును గూర్చి గాని ఏమీ చెప్పడం లేదని శ్రద్ధగల విశదకుడు చూస్తాడు. కానీ, జ్ఞానము గల తండ్రులు తన పిల్లలను శిక్షించాలని ఈ వచనములు ప్రోత్సహిస్తున్నాయి, ఎంచేతనంటే తమ బిడ్డల జీవితాలలో క్రమశిక్షణ అనేది భావార్థకమైన ప్రతిఫలాలను తెస్తుంది. నిజానికి, ఈ వచనముల మొదటి భాగము సూచిస్తున్నట్లుగా, తండ్రులకు హెచ్చరికగా ఈ వచనములు ప్రధానంగా రూపించబడ్డాయి. "నీ బాలురను శిక్షించుట మానకుము, వానిని కొట్టుము" అని ఇక్కడి ముని చెప్తున్నాడు. తమ బిడ్డలను క్రమశిక్షణలో పెట్టాలని ఇక్కడ తండ్రులకు సలహా ఇవ్వబడింది.

ఈ విషయాలను మదిలో ఉంచుకొని, క్రమబద్ధీకులు అనేకమైన అవ్యక్త సత్యాలను సూచించగలరు. ఉదాహరణకు, మానవశాస్త్రమును గూర్చిన సిద్ధాంతము క్రింద, బాలురు పాపాత్ములు అని చెప్పుటకు క్రమబద్ధీకులు ఈ వాక్యభాగమును వాడగలరు. పరిశుద్ధపరచబడుట అనే పరిభాషలో, తల్లిదండ్రుల క్రమశిక్షణ పరిశుద్ధతలో ఎదుగుటకు రూపించబడింది అనే విషయాన్ని స్థాపించుటకు దీనిని వాడగలరు.

ఆశ్చర్యం ఏమంటే, అంత్యదినములను గూర్చిన సిద్ధాంతములో ఒక ఆలోచనకు మద్దతుగా కనీసం ఒక క్రమబద్ధ వేదాంతపండితుడు ఈ వాక్యమును వాడాడు. లూయిస్ బెర్కాఫ్ రచించిన *క్రమబద్ధ వేదాంతశాస్త్రము* 6వ భాగము మూడవ అధ్యాయములో మృతుల పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతములోని ఒక అంశాన్ని వెలికితెచ్చుటకు సామెతలు 23:14 వాడాడు. ఆయన ఈ విధంగా అన్నాడు:

> చెర సమయమునకు మునుపు మృతుల పునరుత్థానముపై నమ్మకము అనేది లేదు అని కొన్ని ఆధారాలు ఖచ్చితముగా చెప్తున్నాయి. పాతాళము నుండి విడిపించుటను గూర్చి మాట్లాడిన వాక్యభాగములలో ఇది సూచించబడింది.

ఇక్కడ, సామెతలు 23:14లోని "పాతాళమునకు పోకుండ తన ఆత్మను తప్పించెదవు" అనే మాటలు పాతనిబంధన కాలములోని విశ్వాసులైన ఇశ్రాయేలీయులు మృతుల సాధారణ పునరుత్థానమును విశ్వసించారు అనే విషయాన్ని సూచిస్తుంది అని చెప్పాడు. ప్రత్యేకమైన వాస్తవికతల క్షయకరణ ద్వారా బెర్కాఫ్, తమ బిడ్డలను శిక్షించాలని ప్రధానంగా తండ్రులను ప్రోత్సహించుటకు ఇవ్వబడిన వాక్యభాగమును తీసికొని అంత్యదినములకు చెందిన ఒక విషయమును బలపరుస్తున్నాడు.

ఇప్పుడు, కొన్నిసార్లు సత్యములపై దృష్టించడం అనేది ఇంకా కుదించునట్టిదిగా ఉంటుంది. ఉదాహరణకు, క్రమబద్ధ వేదాంతపండితులు విషయములను సాధ్యమైనంత సూటిగా చెప్పడానికి చూస్తారు అనే విషయాన్ని మీరు జ్ఞప్తికి తెచ్చుకోవచ్చు. కాబట్టి, ఒక వాక్యభాగము భాషాభాగమును ఉపయోగిస్తే, నేరుగా ఆ భాషాభాగాలు ఏమి అర్థాన్నిస్తున్నాయో వివరించుటకు క్రమబద్ధీకులు ప్రయత్నిస్తారు.

మిల్లార్డ్ ఎరిక్సన్ రచించిన *క్రైస్తవ వేదాంతశాస్త్రము* అనే పుస్తకము యొక్క 48వ అధ్యాయములో ఉన్న ఈ నాటకీయమైన వాస్తవిక క్షయకరణను ఒకసారి చూడండి, అక్కడ దేవుని వాక్యమును కృపకు

సాధకముగా ఆయన చూపాడు. బైబిలు వాక్యభాగముల వర్గీకరణలో కనబడునటువంటి రూపకముల మరియు అలంకారముల పరంపరను ఆయన గుర్తించాడు. ఆయన మాటల్లో:

> దేవుని వాక్యము యొక్క గుణమును మరియు ఉద్దేశమును చిత్రీకరించునటువంటి సాదృశ్యకముల సంపన్న పరంపర ఉంది… ఒక సుత్తి … ఒక అద్దము … ఒక విత్తనము … వర్షము మరియు మంచు … పాలు … బలమైన మాంసము … బంగారము మరియు వెండి … ఒక దీపము … ఒక ఖడ్గము … [మరియు] అగ్ని."

ఎరిక్సన్ ఈ సాదృశ్యములను ప్రస్తావించడం కూడా క్రమబద్ధ వేదాంతశాస్త్రములో కొంచెం అసాధారణమే. అయినప్పటికీ, చదువరులపై ఈ సాదృశ్యములు చూపగల సంపన్నమైన ఊహాజనిక ప్రభావమును అన్వేషించడం కంటే, వాస్తవికతల క్షయకరణ ద్వారా వాటిని ఆయన సుళువైన తిన్నని ప్రతిపాదనలుగా సారాంశపరచాడు అనేది మనము గమనించాలి. ఆయన మాటల్లో:

> దేవుని వాక్యము బలమైనది మరియు ఒక వ్యక్తి జీవితములో అది గొప్ప కార్యమును చేయగల సామర్థ్యంగలది అనే ఆలోచనను ఈ సాదృశ్యములు తద్రూపముగా తెలియజేస్తున్నాయి.

ఆయన అంచనాతో ఎవరైనా తీవ్రంగా విభేదించడం నేను ఊహించలేను, కానీ ఈ అంచనా సుదీర్ఘమైన వాస్తవికతల క్షయకరణ వలన కలిగినది అను విషయము కూడా స్పష్టముగా ఉంది, మరియు ఇది వారు నిరూపించిన సత్యమును సాదాగా చెప్పుట అను దానికొరకు ఈ సాదృశ్యముల యొక్క విశాల ప్రభావమును ప్రక్కన పెట్టేస్తుంది.

మీరు ఊహించగలుగుతున్నట్లుగా, వాస్తవికతల క్షయకరణ అనే ప్రక్రియ అనేక వాక్యభాగములతో ఇలానే పని చేస్తుంది. ఉదాహరణకు, నిర్గమకాండము 20:3లోని మొదటి ఆజ్ఞలో ఆయనగాక వేరొక దేవుడు ఉండకూడదు అని దేవుడు చెప్పిన మాట నుండి, సమస్త విధములైన అమానవీయ శక్తులపై కంటే లేఖనములలో ఉన్న దేవుడు సర్వోన్నతుడు అనే విషయాన్ని మనము రాబట్టవచ్చు. దేవుని స్తుతించమని చెప్పే కీర్తనలు 105 మొదటి వచనము నుండి దేవుడు స్తుతికి పాత్రుడు అనే విషయాన్ని చెప్పవచ్చు. తమ చదవరులపై బైబిలు వాక్యభాగాలు పరివిధములైన ప్రభావములను చూపునట్లుగా రూపించబడినప్పటికీ, క్రమబద్ధీకులు దాదాపు అన్నివేళల్లో వాస్తవిక సమాచారముపై దృష్టించి, సూటియైన వేదాంత ప్రతిపాదనలలో ఈ సత్యములను వివరిస్తుంటారు.

వాస్తవికతల క్షయకరణ అనే ప్రక్రియ ద్వారా క్రమబద్ధీకులు బైబిలు సాహిత్యములోని భిన్నత్వము అనే సవాలును అధిగమించగలిగారు. కాని వాస్తవికతల సమాకలనము అని మనము పిలిచే ఒక ప్రక్రియ ద్వారా వారు బైబిలులోని సిద్ధాంతాల అమరిక అనే సవాలను ఎదుర్కొనగలుగుతారు.

## వాస్తవికతల సమాకలనము

కొన్ని ప్రత్యేకమైన అంశాలపై లేఖనము యొక్క బోధలు బైబిలు ఆద్యంతం చెదిరిపోయి ఉన్నవి గనుక, క్రమబద్ధీకులు బైబిలు మొత్తములో నుండి ఈ వాక్యభాగములను సంకలనము చేసి లేదా సేకరించి తమ ప్రతిపాదనలను ఏర్పరచగలుగుతారు. ఆదికాండములోని వాక్యభాగాలను రోమీయులకు వ్రాసిన

పత్రికలోని వాక్యములతో, లేదా యాకోబు పత్రికలోని వచనములను కీర్తనల భాగముతో, లేదా మత్తయిలోని భాగములను ప్రకటన గ్రంథపు వచనములతో జతకట్టడం అనేది అసాధారణమైన పని కాదు. బైబిలులోని చాలా భిన్నమైన భాగాల నుండి వాక్యములను సేకరించి ఒకదానితోనొకటి కలపవచ్చు ఎందుకంటే అవి సంబంధితమైన వేదాంత సత్యాలను బోధిస్తాయి.

లేఖనము యొక్క వివిధ భాగముల నుండి వాక్యములను సేకరించుట అనే ఈ ప్రక్రియ అనేకమైన విధాలను అనుసరించవచ్చు, కానీ సాదాసీదత కొరకు ఇది చేయబడే రెండు ప్రధాన మార్గాలను గూర్చి మనము మాట్లాడదాం. ఒక ప్రక్కన, కొన్ని వాక్యభాగాలు సంకలనం చేయబడి, సమకూర్చబడతాయి ఎందుకంటే అవి ఒకే సత్యాలను పునరావృతపరుస్తుంటాయి. మరొక ప్రక్క, కొన్ని వాక్యభాగాలు సంకలనం చేయబడి, సమకూర్చబడతాయి ఎందుకంటే అవి సంక్లిష్టమైన వేదాంత ప్రకటనను చేస్తాయి. ఈ రెండు ప్రక్రియలను ఒకసారి విపులపరచుదాము.

మొదటి స్థానములో, ఒకే మూల ఆలోచనను పునరావృతపరచునటువంటి వాక్యములను తీసుకొనుట ద్వారా క్రమబద్ధీకులు తరచు వేదాంత ప్రతిపాదనలను రూపిస్తుంటారు.

దైనందిన జీవితములో మనము అనేకసార్లు ఈ విధంగా ఆలోచిస్తుంటాము. కొంత డబ్బును మీరు పోగొట్టుకొన్నారని మీరు అనుకోండి. మీరు ఏం చేస్తారు? మీ జేబులో ఉన్న డబ్బును ఒకసారి లెక్కిస్తారు. అయినప్పటికీ ఇంకా తెలియకపోతే, మీరు డబ్బు పోగొట్టుకున్నారో లేదో అని నిర్ధారించుకోడానికి మీ దగ్గర ఉన్న డబ్బును మరలా మరలా లెక్కిస్తారు.

నిజమే, అనేక విధాలుగా చూస్తే, ఒకే విధమైన వేదాంత సత్యములను పునరావృతపరచు లేఖనములను సంకలనము చేయునప్పుడు క్రమబద్ధ వేదాంతపండితులు కూడా చేసేది ఇదే. ఒక వాక్యమును సరిగానే అర్థము చేసుకున్నారని వారు అనుకోవచ్చు. దాని నుండి ఒక నిజమైన వేదాంత ప్రతిపాదనను రూపించాం అని వారు విశ్వసించవచ్చు. కాబట్టి, అదే ఆలోచనను వేరే చోట కూడా కనుగొనడం కుదురుతుందో లేదోనని వారు బైబిలులోని అనేక భాగములను చూస్తారు.

ఉదాహరణకు, తన *క్రమబద్ధ వేదాంతశాస్త్రము* అనే పుస్తకము మొదటి భాగము ఎనిమిదవ అధ్యాయములో లూయిస్ బెర్కాఫ్ క్రీస్తు యొక్క దైవత్వమును గూర్చి చర్చించినప్పుడు ఈ విధంగా వ్రాసాడు:

> **[పరిశుద్ధ గ్రంథము] కుమారుని యొక్క దైవత్వమును స్పష్టముగా ఉద్ఘాటిస్తుంది.**

అనేకమంది ఈ మాటను నిరాకరించారు అని బెర్కాఫ్ కు తెలుసు గనుక, ఒక వాక్యముతో మాత్రమే తన ఆలోచనను తెలియజేయలేదు. కానీ, ఇదే వేదాంత సత్యము స్పష్టముగా యోహాను 1:1, యోహాను 20:28, రోమీయులకు 9:5, ఫిలిప్పీయులకు 2:6, తీతుకు 2:13, మరియు 1 యోహాను 5:20లో కూడా ఉద్ఘాటించబడింది అని సూచించాడు. ఈ విషయములో, క్రొత్తనిబంధనలోని ఐదు వివిధ పుస్తకములకు చెందిన ఐదు వచనములు ఒకే రకమైన బోధను పునరావృతపరుస్తున్నాయి గనుక బెర్కాఫ్ వాటిని సంకలనము చేసాడు.

ప్రధానమైన సిద్ధాంతాలకు ఊతనివ్వడానికి లేఖనములోని విభిన్నమైన వాక్యముల నుండి మద్దతును కూడగట్టుకోవాలనే నియమమును మనలో చాలా మందిమి వినే ఉంటాము. ఒకే బైబిలు వాక్య భాగమును అపార్థము చేసుకోవడం చాలా తేలిక కాబట్టి ఈ నియమమును

అనుసరించవలసియున్నది. ఒక వాక్యము యొక్క ప్రకటనను మనము సరిగా అర్థము చేసుకున్నాము అనడానికి ఒక మార్గము అదే వాక్యము బైబిలులోని వేరే భాగములో కూడా పునరావృతమైంది అని చూపడం.

ఇతర పాఠములలో, "నిశ్చయతా కిరీటాకృతి" అని మనము పిలిచిన రూపమును ఉపయోగించి వేదాంత నిశ్చయతను గూర్చి మనము మాట్లాడాము. ఏమి నమ్మాలో అనేది నిశ్చయించుటకు మాత్రమే బాధ్యతగల క్రైస్తవ వేదాంతపండితులు ఆసక్తి చూపుటలేదు, కానీ తమ నమ్మకముల బలమును ఆ నమ్మకములకున్న ఆధారాల బలముతో సరితూగించడానికి కూడా వారు ఆసక్తి చూపుతున్నారు అని మనము గమనించాము. అనేక విధాలలో, ఒకేవిధమైన వేదాంత సత్యమును పునరావృతపరచు వచనములను సంకలనం చేయడానికి కారణం ఇదే. ఒక ప్రతిపాదనకు పునరావృత లేఖన మద్దతును మనము కనుగొనలేనప్పుడు, ఆ ప్రతిపాదనపైగల మన నమ్మకాన్ని తగ్గించేసుకోవాలి. కాని లేఖనములో ఒక సత్యము మరలా మరలా పునరావృతమవ్వడం చూచినప్పుడు నమ్మకాన్ని దృఢపరచుకోడానికి ఇది ఒక సాధారణ విధానమైయున్నది.

పునరావృత సంకలనం ఎంతటి ప్రాముఖ్యమైనదైనప్పటికీ, ఒక వేదాంత ప్రతిపాదనకు మిశ్రమ మద్దతు కూడబెట్టడానికి కూడా క్రమబద్ధీకులు బైబిలు వాక్యభాగాలను సంకలనం చేస్తుంటారు. వేరొక మాటలలో చెప్పాలంటే, బైబిలు ఆద్యంతం క్రమబద్ధీకులు అనేకమైన వాస్తవిక ప్రకటనలను చూస్తారు, మరియు పెద్దవైన, బహుముఖ వేదాంత ఉద్ఘాటనలను చేయడానికి వీటిని సంకలనం చేస్తుంటారు.

దైనందిన జీవితములోని ఒక ఉదాహరణతో ఈ మిశ్రమ సంకలనాన్ని ఉదాహరిద్దాం. నేను బయటకు వెళ్ళడానికి సిద్ధపడి ఉరుములు విని వర్షం పడబోతుందని అనుమానించాను అనుకోండి. ఆ సందేహమును ఎలా నివృత్తి చేసుకుంటాను? మంచిది, దానిని నివృత్తి చేయు వేరే విషయములను గమనించడం ఒక విధానము. నా స్నేహితుడు పరుగెత్తుతూ నీటిలో పూర్తిగా తడిచిపోయి లోనికి వస్తే, బయట వర్షం పడుతుందని నాకు నిశ్చయమౌతుంది. నా స్నేహితుడు తన తడిసిన గొడుగును ఇస్తే, బయట వర్షం పడుతుందని నాకు మరింత నిశ్చయమౌతుంది. మరియు "బయట కుండపోత వర్షం కురుస్తుంది" అని ఒకవేళ వాడు నాకు చెప్తే, నా సొంత గొడుగు నా చేతిలో లేకుండా బయటకు వెళ్ళనేకూడదు అని గట్టిగా నేను నిశ్చయించుకుంటాను. ఈ పరిశీలనలు అన్నీ పునరావృతములు కావు; నేను ఉరుము విన్నాను; తడిసి ముద్దైన నా స్నేహితుని చూచాను; తన గొడుగును తాకాను; మరియు నాకు స్పష్టమైన సమాచారం వచ్చింది. ఈ ఆధారములలో ప్రతి ఒక్కటీ కూడా కొంత భిన్నమైన దానిని సూచిస్తుంది, మరియు ఇవన్నీ కలిసి నా సందేహము వాస్తవమే అనే విషయాన్ని ధృవీకరించే ఆధారాన్ని ఏర్పరచుతాయి.

అనేక విధాలలో, క్రమబద్ధీకులు కూడా ఇదేవిధమైన మిశ్రమ సంకలనమును పాటిస్తారు. ఒక వాక్యభాగములో ఒక విషయము బోధించబడడం గమనిస్తారు. సంబంధితమైన వేరొక అంశము వేరొక వాక్యములో చెప్పబడుటను వారు గమనిస్తారు. తరువాత మరొక సంబంధితమైన విషయాన్ని మరొక వాక్యము బోధించడాన్ని చూస్తారు. తరువాత వారు ఈ సమాచారమంతటినీ సేకరించి ఈ వేదాంత సత్యములన్నిటినుండి ఒక వేదాంత ప్రతిపాదనను రూపిస్తారు.

ఈ ప్రక్రియ ఎలా పనిచేస్తుందో చూడాలంటే, తన *క్రమబద్ధ వేదాంతశాస్త్రము* అనే పుస్తకము 1వ భాగము 8వ అధ్యాయములో క్రీస్తు దైవత్వమును గూర్చి బెర్కాఫ్ యొక్క చర్చను మరలా చూద్దాము. బైబిలు గ్రంథము "కుమారుని యొక్క దైవత్వమును స్పష్టముగా ఉద్ఘాటిస్తుంది" అని ఆయన

చెప్పినప్పుడు క్రీస్తు దైవికమైనవాడు అని చేయబడిన స్పష్టమైన ప్రకటనలు పునరావృతపరచబడడం ఆయన గమనించాడు అనే విషయాన్ని ఇప్పటికే మనం చూశాము. కానీ క్రీస్తు పూర్తిగా దైవికమైనవాడే అనే తన వేదాంత ప్రతిపాదన లేఖనము యొక్క అనేక భాగముల నుండి ఆయన సంకలనం చేసిన సంబంధితమైనవైనప్పటికీ భిన్నమైన ప్రకటనల ద్వారా మరింత బలపరచబడుతున్నాయి. ఈ విధంగా ఆయన కొనసాగించాడు:

> **[పరిశుద్ధ గ్రంథము ఇంకా] దైవికమైన పేరులను కూడా ఆయనకు వర్తింపజేస్తుంది ... దైవికమైన లక్షణాలను ఆయనకు ఆరోపిస్తుంది ... దైవికమైన క్రియలు చేసినట్లుగా ఆయనను చూపుతుంది ... మరియు దైవికమైన ఆదరమును కూడా ఆయనకు ఆపాదిస్తుంది.**

క్రీస్తు కూడా దేవుడే అనే బెర్కాఫ్ యొక్క వాదన వ్యక్తిగతముగా ఈ ప్రకటనలలో దేనిపైనా ఆధారపడినది కాదు, కానీ ఈ వేదాంత ప్రకటనల మొత్తముపై ఆధారపడినదిగా ఉంది.

బెర్కాఫ్ ఎందునిమిత్తము ఇలా చేసాడో అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు. క్రీస్తు దైవికమైనవాడు అనే నమ్మకము లేఖనము యొక్క అనేక వ్యాఖ్యాతలచే సవాలు చేయబడింది. కాబట్టి, కొన్ని వచనములు ఆయన దైవత్వమును దృఢపరుస్తున్నాయి అని మూమూలుగా చూపితే సరిపోదు. ఈ వచనములను ఆయన సరిగానే అర్థము చేసుకున్నాడు అని ధృవీకరించుకోడానికి ఇతర పరిగణనలను కూడా పరిశీలనలోనికి తీసుకున్నాడు. లేఖనములు క్రీస్తుకు దైవికమైన పేరులను ఆరోపిస్తున్నాయి, దైవిక లక్షణాలను ఆయనకు ఆపాదిస్తున్నాయి, సర్వవ్యాప్తి, మరియు సర్వజ్ఞాని వంటి మాటలు ఆయనకు అన్వయింపజేస్తున్నాయి, సృష్టించడం మరియు సమస్తమును పోషించడం వంటి దేవుడే చేయగల కార్యములు క్రీస్తు కూడా చేసినట్లుగా మాట్లాడుతున్నాయి; కేవలము దేవునికి మాత్రమే చెందవలసిన గౌరవమును ఆయనకు కూడా ఇస్తున్నాయి, ఆరాధన మరియు ప్రార్థన వంటివి ఆయనకు కూడా ఆపాదిస్తున్నాయి అనే సత్యామూల వంటివి. ఈ బైబిలు వాస్తవిక ప్రకటనలు అన్నీ కూడా కలిసివచ్చి బెర్కాఫ్ కు వాస్తవికమైన వేదాంత ప్రతిపాదన ఉండినది అని చెప్పుటకు బలమైన ఆధారమును ఇస్తున్నాయి: క్రీస్తు దైవికమైనవాడు అనే ప్రతిపాదన.

కాబట్టి మొదటిగా బైబిలు వాక్యభాగములలో చెప్పబడిన సత్యములపై వరకు మాత్రమే తమ దృష్టిని నిలపడం ద్వారా క్రమబద్ధ వేదాంతపండితులు లేఖనముల నుండి వేదాంతపరమైన ప్రతిపాదనలను చేస్తుంటారు. రెండవదిగా లేఖనము యొక్క అనేక భాగముల నుండి సంకలనం చేయడం ద్వారా వారు చేస్తుంటారు. ఈ విధానాల ద్వారా క్రమబద్ధీకులు లేఖనమునకు కట్టుబడి ఉండే వేదాంతపరమైన ప్రతిపాదనలను తాము రూపించుచున్నామనే నిశ్చయతను పొందగలుగుచున్నారు.

వేదాంతపరమైన ప్రతిపాదనలను గూర్చిన సామాన్య ధోరణిని మనము తెలుసుకున్నాం మరియు వాటిని క్రమబద్ధీకులు ఎలా ఏర్పరుస్తారో చూశాం, కాబట్టి ఇప్పుడు మూడవ ప్రధాన అంశానికి వెళ్లడానికి మనం సిద్ధంగా ఉన్నాం: క్రమబద్ధ వేదాంతశాస్త్రములో వేదాంతపరమైన ప్రతిపాదనల యొక్క విలువలు మరియు ప్రమాదాలు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విలువలు మరియు ప్రమాదాలు

మనమీ విషయాన్ని అన్వేషిస్తుండగా, ఈ పాఠ్యభాగములలోని మునుపటి పాఠము యొక్క సరళిని అనుసరిస్తూ క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు అవసరమగు మూడు ప్రధాన మూలములపై ఈ ప్రతిపాదనల ప్రభావాలను చూద్దాం.

దేవుని యొక్క ప్రత్యేక మరియు సాధారణ ప్రత్యక్షతను ఆధారము చేసికొని క్రైస్తవులు వేదాంతశాస్త్రమును నిర్మించవలసినవారిగా ఉన్నారు అని మీరు జ్ఞాపకముంచుకొనే ఉంటారు. ప్రధానంగా లేఖనముల వ్యాఖ్యానము ద్వారా ప్రత్యేక ప్రత్యక్షత యొక్క అవగాహన మనము పొందుకుంటాము, సమాజములో అనుబంధముల ద్వారా, ఇతరులనుండి నేర్చుకొనుట ద్వారా, ప్రత్యేకముగా క్రైస్తవులనుండి నేర్చుకోవడం ద్వారా, మరియు క్రైస్తవ జీవనముపై దృష్టించడం ద్వారా; అనగా క్రీస్తు కొరకు జీవించు మన అనుభవాల ద్వారా సాధారణ ప్రత్యక్షతలోని ప్రాముఖ్య కోణములను దక్కించుకుంటాము.

ఈ వనరులు చాలా క్లిష్టమైనవి గనుక, వేదాంతపరమైన ప్రతిపాదనల యొక్క విలువలను మరియు ప్రమాదములను ఒక్కొక్కదానిని అన్వేషిద్దాం. మొదటిగా, ప్రతిపాదనలు మరియు క్రైస్తవ జీవనమును చూద్దాము; రెండవదిగా, సమాజములో పాలుపంపులు మరియు ప్రతిపాదనల సంబంధమును గూర్చి మాట్లాడుదము; మరియు మూడవదిగా, లేఖన వివరణతో వాటి సంబంధమును గూర్చి పరిశీలించుదము. క్రైస్తవ జీవనమును వేదాంత వనరును మొదట చూద్దాము.

## క్రైస్తవ జీవనము

క్రైస్తవ జీవనము అనగా వ్యక్తిగతంగా పరిశుద్ధపరచబడుట అనే ప్రక్రియతో కూడుకున్నది, మరియు ఇతర పాఠములలో మనము చూచినట్లుగా ఈ వ్యక్తిగత పరిశుద్ధత అనేది భావనలపై, ప్రవర్తనపై మరియు భావోద్వేగములపై కూడా చోటుచేసుకుంటుంది. లేదా మనము మునుపు చెప్పుకున్నట్లుగా: ఆర్థోడాక్సి, ఆర్థోప్రాక్సిస్ మరియు ఆర్థోపాథోస్ స్థాయిలు.

పరిశుద్ధపరచబడుట అనే ఈ అంశములోని వివిధ కోణములను ఈ వేదాంతపరమైన ప్రతిపాదనలు ఎట్లు ప్రభావితము చేస్తాయో ఆ మార్గములన్నీ అన్వేషించడానికి సమయము మనలను అనుకూలించడం లేదు. కాబట్టి, క్రైస్తవ జీవనమును మెరుగుపరచే మరియు అవరోధించే ఒక మార్గమును మాత్రమే చూద్దాము. క్రీస్తు కొరకు జీవించునట్టి మన ప్రయత్నములను ఈ వేదాంత ప్రతిపాదనలు ఎట్లు మెరుగుపరచగలవో ఒక విధానమును మొదటిగా చూద్దాం.

### మెరుగుపరచుట

సాంప్రదాయక వేదాంత ప్రతిపాదనలకు గల అత్యంత గొప్పవైన లాభాలలో ఒకటి మన విశ్వాసమును గూర్చిన అనేక మూల అంశాలను అవి స్పష్టముగా మరియు క్లుప్తంగా వ్యక్తపరుస్తాయి. నేటి దినములలో, అధికమైన ఖచితత్వముతో తాము నమ్మునదానిని చాలామంది క్రైస్తవులు ఆకళింపుచేసుకొనలేకయే ఉన్నారు. మరియు మన విశ్వాసములను గూర్చిన సరియైన సారాంశములను మనము రూపొందించలేము గనుక, మన దైనందిన జీవితములలో క్రీస్తు కొరకు జీవించడం అనేది కష్టంగా ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తన సంఘమును గూర్చి నిర్ణయించుకొనలేని ఒక యౌవన స్త్రీతో నేను ఒకసారి మాట్లాడడం నాకు జ్ఞాపకమొస్తుంది. సభ్యులలో ఉన్న కొన్ని అనైతిక అలవాట్లను సంఘము ఓర్చుకొనుటను చూసి ఆమె కొంత ఇబ్బందికి గురైంది, కాని ఆ సంఘమును వీడాలని మాత్రం అనుకోలేదు. ఆమె నావద్దకు వచ్చి, "ఏమి చేయాలో నాకు తెలియడం లేదు. ఇక్కడి ప్రసంగములలో నేను ఎంతో నేర్చుకుంటున్నాను గనుక ఈ సంఘమును వదిలి వెళ్లడానికి నాకు ఇష్టం లేదు. నేను ఎలా నిర్ణయం తీసుకోగలను?" అని అడిగింది. కాబట్టి, నేను ఆమెను "నిజమైన సంఘము యొక్క గురుతులు ఎలా ఉంటాయి అని అనుకొంటున్నావు?" అని అడిగాను. ఆమె నావైపు తెల్లబోయిన ముఖముతో చూసి ఆఖరుకు "నాకు తెలియదు" అని చెప్పింది.

కాబట్టి నేను ఈ విధంగా చెప్పాను "నిజమైన సంఘమునకుండవలసిన లక్షణములపై నీవు ఒక నిర్ధారణకు వచ్చునంత వరకు కూడా నీ సంఘమును గూర్చి ఏమి చేయాలో అనే నిర్ణయమును నీవు తీసుకోలేవు." ఆ తరువాత ఆమెతో, "సంఘమునకు మూడు గురుతులు ఉన్నాయి అని ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రము చెప్తుంది" అని చెప్పాను. అవి "వాక్యమును నమ్మకముగా బోధించడం, సంస్కారములను నమ్మకముగా ఇవ్వడం, మరియు సంఘ క్రమశిక్షణను నమ్మకముగా పాటించడం." ఆమె స్పందన అమోఘం. ఆమె నాతో, "ముందే ఈ విషయాలను నాకు ఎవరైనా చెప్తే బాగుండేది. ఏమి ఆలోచించాలో నాకు తెలియలేదు అంతే" అని చెప్పింది.

ఆధునిక ప్రపంచంలో, క్రైస్తవ్యం యొక్క సామాన్య వేదాంతశాస్త్ర ప్రకటనలను కూడా నేర్చుకొనుటకు తరచుగా క్రైస్తవులు సమయమును కేటాయించలేకపోతున్నారు. కాబట్టి, పూర్తిగా ఏర్పడిన వేదాంత ప్రతిపాదనలకు బదులుగా భావోద్వేగపూరితమైన లేదా పామర అభిప్రాయమును ప్రతిక్షేపిస్తున్నారు. కాని దీని యొక్క ఫలితము తరచు ఒకేవిధంగా ఉంటుంది: ప్రాముఖ్యమైన నిర్ణయాలు మనము చేయవలసి వచ్చినప్పుడు, దినదినము మనము ఎదుర్కొనే నైతిక ఎంపికలలో, ఏమి చేయాలో మనకేమీ తెలియదు ఎందుకంటే పూర్తిగా ఏర్పడిన వేదాంత ప్రతిపాదనలను మనము ఆకళింపు చేసుకొనలేకపోతున్నాము. సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతశాస్త్రము లేఖనమునకు కట్టుబడియుండు అనేకమైన ప్రతిపాదనలను మనకు ఇస్తుంది. మరియు వాటిని అధ్యయనం చేయడం అనేది క్రీస్తు కొరకు తాము జీవించు ప్రయత్నంలో క్రైస్తవులు చేయగల సహాయార్థమైన కార్యములలో ఒకటి.

ఇప్పుడు, సాంప్రదాయిక వేదాంత ప్రతిపాదనలు తెలుసుకోవడం ఎంతటి భావార్థకమైనదైనప్పటికీ, వాటిని ఎక్కువగా వక్కాణించడం మరియు వాటిపై ఎక్కువగా ఆధారపడడం వలన కూడా క్రైస్తవ జీవనము అనేది కొంచెం కుంటుపడవచ్చు.

## అవరోధము

క్రైస్తవ జీవితములో ప్రయోగాత్మకమైన నిర్ణయాలు తీసుకొనుటకు వారికి కావలసిందల్లా విస్తారమైన వేదాంత ప్రతిపాదనలు మాత్రమే అని క్రమబద్ధతలను అధ్యయనం చేయు క్రైస్తవులు తరచుగా భావించుట ద్వారా ఒక విధంగా ఇది నిజమవుతుంది.

ఇప్పుడు, మనము మునుపు చూచినట్లుగానే, వేదాంతపరమైన ప్రతిపాదనలు సహాయకరములే. కానీ అదే సమయములో, వేదాంతశాస్త్రము యొక్క ప్రామాణిక ప్రతిపాదనలకును మరియు క్రైస్తవులముగా మనము చేసుకొనవలసిన ఎంపికలకును మధ్య దూరం ఉన్నదనే విషయాన్ని ఎప్పుడు మనము గుర్తుంచుకోవాలి. వేదాంతపరమైన ప్రతిపాదనలు రూపకముగా నైరూప్యతతో ఉన్నవి లేదా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము ఎదుర్కొనే విషయములను గూర్చినవి కానివిగా ఉంటాయి. కాబట్టి మనము ఎదుర్కొంటున్న ప్రత్యేకమైన సంగతులను గూర్చి అవి నేరుగా మాట్లాడవు. మరియు ఫలితంగా, మనము తీసుకొనవలసిన ప్రయోగాత్మక నిర్ణయాల విషయములో అవి మనకు సహాయము చేయలేవు.

దురదృష్టవశాత్తు, ప్రతిపాదనలలో ఎక్కువగా పెట్టుబడి పెట్టునటువంటి విశ్వాసులు ఈ దూరం ఎంత గొప్పదిగా ఉందో గ్రహించరు. వారు చేయవలసినదల్లా ప్రతిపాదనల సమితులను గూర్చి హేతుబద్ధంగా ఆలోచించడం, మరియు ఆ తరువాత అంతయు పరిపూర్ణంగానే ఉంటుంది అని అనుకోవడం మాత్రమే అని తమ్ముతాము ఒప్పించుకుంటున్నారు.

కాని వాస్తవికతలో, క్రైస్తవులముగా మనము తీసుకొనే ప్రతి నిర్ణయములో, వేదాంతపరమైన సూత్రీకరణలపై ఆధారపడడమే గాక, మన పరిస్థితి యొక్క వివరణలు మరియు పరిశుద్ధాత్ముని యొక్క వ్యక్తిగత పరిచర్య అనువాటిపై కూడా ఆధారపడాలి. సాధారణ ప్రత్యక్షతను గూర్చిన ఈ అంశాలను ఉపయోగించి వేదాంతపరమైన నిబంధనలు మరియు నిజజీవిత నిర్ణయాలకు మధ్యగల ఆ దూరాన్ని తగ్గించాలి.

సంఘమును విడిచిపెట్టాలని భావిస్తున్న ఆ యౌవనస్త్రీ విషయానికి మనము మరలా వద్దాం. సంఘమునకుండవలసిన మూడు గురుతులను, అనగా నమ్మకమైన బోధ, సంస్కారములను నమ్మకముగా ఇవ్వడం మరియు సంఘ క్రమశిక్షణను నమ్మకముగా ప్రయోగించడం, అను గురుతులను వినిన వెంటనే, ఆ సంఘమును వెంటనే విడిచిపెట్టాలని ఆమె నిర్ణయించుకొన్నది. కాని నేను వెంటనే ఆమెతో ఈ హెచ్చరిక చేసాను.

ఆమెతో, "ఒక్క నిమిషం ఆగు. నీవు ఒక విషయాన్ని గుర్తించాలి. ప్రపంచంలో ఉన్న సంఘములలో ఒక్కదానిలో కూడా ఈ మూడు సంఘముల గురుతులు పరిపూర్ణంగా ఉన్నవి లేవు. నీ సంఘమును జాగ్రత్తగా పరిశీలన చేసి పరిస్థితులు ఎంతటి బాధాకరంగా ఉన్నాయో నిర్ణయించుకోవాలి. ఇది మాత్రమే గాక, ప్రార్థనలో సమయమును గడుపుతూ, నీవు దృఢమైన నిర్ణయము తీసుకొనులాగున పరిశుద్ధాత్ముని యొక్క నడిపింపు కొరకు వేచియుండాలి. అప్పుడు మాత్రమే నీవు మంచి మనసాక్షితో విడిచిపెట్టగలుగుతావు" అని అన్నాను.

ఒక మాటలో చెప్పాలంటే, తన పరిస్థితిలో వేదాంతపరమైన ప్రతిపాదనలు ఎంతటి ప్రాముఖ్యమైనప్పటికీ కూడా, కేవలము వేదాంత ప్రతిపాదనలపై మాత్రమే ఆధారపడడం అనేది తన క్రైస్తవ జీవనమును అభ్యంతరపరచవచ్చు అని నేను ఆ యౌవనస్త్రీతో చెప్పాను. కార్యము తలపెట్టే ముందు, సాధారణమైన ప్రత్యక్షతను ఆమె చూడాలి. తన పరిస్థితిని బాగుగా అర్థం చేసుకోవాలి, మరియు ఆత్మ యొక్క వ్యక్తిగత పరిచర్యకు తన్నుతాను అర్పించుకోవాలి.

క్రైస్తవ జీవనమునకు వేదాంత ప్రతిపాదనలు తెచ్చు ప్రయోజనాలను మరియు నిష్ప్రయోజనాలను తెలుసుకొనుటతో పాటుగా సమాజములో మన పాలుపంపులను అవి ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకోవాలి.

## సమాజములో పాలుపంపులు

మన జీవితములలో క్రీస్తు శరీరము యొక్క ప్రాధాన్యత సమాజములో పాలుపంపులు పొందుట ద్వారా తెలుస్తుంది. క్రైస్తవ సమాజంలో పాలుపంపుల యొక్క మూడు ప్రాముఖ్యమైన పరిమాణాలను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గూర్చి మనము మాట్లాడుకోవచ్చు: క్రైస్తవ వారసత్వం — గతమునకు చెందిన సంఘములో పరిశుద్ధాత్ముని కార్యములకు సాక్ష్యము; ప్రస్తుత క్రైస్తవ సమాజము — నేటికాలపు క్రైస్తవ జీవితములలో పరిశుద్ధాత్ముని సాక్ష్యము; మరియు వ్యక్తిగత తీర్పు — మన వ్యక్తిగత ఊహలలో మరియు నమ్మకాలలో పరిశుద్ధాత్ముని కార్యము యొక్క సాక్ష్యము. సమాజము యొక్క ఈ కోణములు ఒకదానితోనొకటి లెక్కలేని విధానాలలో సంభాషిస్తుంటాయి.

సామాజిక పాలుపంపులలోని అంశాలను వేదాంత ప్రతిపాదనలు ఎలా మెరుగుపరచగలుగుతాయో మరియు అభ్యంతరపరచగలుగుతాయో కూడా కొన్ని ఆలోచనలను ఇక్కడ క్లుప్తంగా ప్రస్తావిద్దాం. సమాజములోని పాలుపంపులను వేదాంత ప్రతిపాదనలు మెరుగుపరచగల ఒక ప్రధాన విధానమును మొదటిగా చూద్దాం.

## మెరుగుపరచుట

ఎంతటి విచారకరమో, నేటికాలములో అనేక ఇవాంజెలికల్ క్రైస్తవులు ఒక సంఘము నుండి మరొక సంఘమునకు, ఒక ప్రసంగీకుని లేదా బోధకుని నుండి మరొకని వద్దకు మారిపోతూ, ఆ సంఘములతో మరియు ప్రసంగీకులతో ఎలా పాలుపంచుకోవాలో తెలుసుకొనే సామర్థ్యం లేకుండానే పోతున్నారు. ఎవరిని అనుసరించాలో మనకు తెలియదు. సంఘము యొక్క బలాలు బలహీనతలు మనము గ్రహించలేము. క్రైసవ విశ్వాసమును గూర్చిన మూల వాస్తవిక ప్రకటనల అజ్ఞానము నుండే సాధారణంగా ఈ వివేచనా లోపం తలెత్తుతుంది. క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క మూల వేదాంత ప్రతిపాదనలను గూర్చి వివేచించుట, వివేచనతో క్రీస్తును అనుసరించే అనుచరునిగా అవ్వడానికి ఒక అత్యుత్తమమైన మార్గం.

కొన్ని ప్రొటెస్టెంట్ సంగ్రహ గ్రంథములను పరిచయం చేసుకోవడం మంచిదైన వేదాంత ప్రతిపాదనల లాభమును పొందుటకు ఒక ప్రయోగాత్మకమైన మార్గమైయున్నది. *హైడెల్బర్గ్ కేటకిజం*, లేదా *వెస్ట్మిన్స్టర్ షార్టర్ కేటకిజం* వంటి సంగ్రహ గ్రంధాలు నేర్చుకొనుటకు సులువుగా ఉండే చిన్నచిన్న వేదాంత ప్రతిపాదనలను నేర్పుతాయి. ఈ వేదాంతపరమైన ఆలోచనలను మనస్సులో ఉంచుకొని, క్రీస్తు యొక్క అనుచరులు మరింత వివేచనగలవారిగా అవ్వగలరు.

ఉదాహరణకు, జీవితము యొక్క ఉద్దేశము లేదా గమనమును గూర్చి ఒకరు చర్చించాలని అనుకొంటే, వెస్ట్మిన్స్టర్ *షార్టర్ కేటకిజం* అనే క్రైస్తవ హితోపదేశములోని మొదటి ప్రశ్న మరియు సమాధానం తెలుసుకోవడం చాలా ఉపయోగకరముగా ఉంటుంది. ఒక సులువైన వాక్యములో బైబిలు బోధ యొక్క అనేక సత్యాలను ఎలా సారాంశపరుస్తుందో చూడండి. ఈ క్రింది ప్రశ్నకు సమాధానంగా:

> మానవుని ప్రధాన గమనము లేదా అంతము ఏది?

దీనికి హితోపదేశము స్పందిస్తూ:

> మానవుని ప్రధాన గురి దేవుని మహిమపరచడం మరియు ఆయనను శాశ్వతకాలము ఆనందించడం.

క్రైస్తవులు జీవితములో ఎలా సుఖమును పొందుకొనగలరు అనే అంశంపై ఎవరైనా ఒక నూతన దృష్టి కోణమును ఇచ్చారని అనుకుందాం, అప్పుడు హేడెల్బెర్గ్ కేటకిజంలోని మొదటి ప్రశ్న మరియు సమాధానం తెలుసుకోవడం చాలా ఉపయోగకరముగా ఉంటుంది. మొదటి ప్రశ్న ఏమంటే:

> జీవితములోను మరియు మరణములోను నీ ఏకైక సుఖము ఏది?

మరియు దీనికి ఆ హితోపదేశము ఈ విధంగా స్పందించింది:

> నేను నాకు సొంతము కాక, నా ప్రాణ ఆత్మలో కూడా నా జీవములోను మరణములోను కూడా నా నమ్మకమైన రక్షకుడు యేసుక్రీస్తుకు చెందినవానిగా ఉండాలి అనునదియే. ఆయన నా పాపములన్నిటి కొరకు తన ప్రశస్తమైన రక్తముతో వేల చెల్లించి, అపవాది యొక్క బలాత్కారము నుండి స్వతంత్రునిగా నన్ను చేసాడు. పరలోకములో ఉన్న నా తండ్రి సెలవు లేకుండా నా తల నుండి ఒక్క వెంట్రుక కూడా రాలనంతగా ఆయన నన్ను కాపాడుతున్నాడు; నిజానికి, నా రక్షణ నిమిత్తము అన్నియు సమకూడి జరగవలసియుండినది. నేను ఆయనకు చెందినవాడను గనుక, క్రీస్తు, తన పరిశుద్ధాత్మ ద్వారా శాశ్వత జీవమును ఇస్తానని నిశ్చయత ఇచ్చి ఆయన కొరకు ఇప్పటి నుండి హృదయపూర్వకముగా జీవించుటకు ఇష్టపడులాగున సిద్ధపడులాగున నన్ను చేస్తున్నాడు.

ఇటువంటి కొన్ని దృఢమైన వేదాంత ఆలోచనలను నేర్చుకోవడం వలన ఇతర క్రైస్తవులతో మనము పాలుపంచుకొనుచుండగా మరింత వివేచనముగల వారముగా ఉండుటకు మనలను ఆయుత్తపరుస్తుంది. మరియు ఈ విధానములో, సమాజములోని మన పాలుపంపులను మరింతగా అవి మెరుగుపరుస్తాయి.

అదే సమయములో, మనలను మరింత వివేచనకర్తలుగా చేయుట ద్వారా మంచివైన వేదాంత ప్రతిపాదనల అవగాహన మన పాలుపంపులను మెరుగుపరచగలిగియుండగా, వేదాంతపరమైన ప్రతిపాదనలపై దృష్టి నిలపడం క్రైస్తవుల మధ్య మన పాలుపంపులను అభ్యంతరపరచవచ్చును కూడా.

## అవరోధము

కొన్నిసార్లు క్రైస్తవులు ఒక ప్రతిపాదనల సమితితో ఎంతగా దగ్గరగా అంటుకొని ఉంటారంటే సంగతులను వీరిలాగానే ఖచ్చితముగా ఒకే విధంగా చెప్పలేని ఇతర విశ్వాసులతో భావార్థకముగా పాలుపంచుకొనుటకు వారికి చాలా కష్టమౌతుంది.

మీరు చూడండి, మనము తరచు మరచిపోయే అంతగా ఈ వేదాంత ప్రతిపాదనలలో ఒక సమస్య ఉంది: వాటిలో అధికములు బైబిలు నుండి వచ్చినవి కావు. కానీ, అవి మానవ విశదమునకు ప్రతిఫలములు. బైబిలులోని బోధలను సాధ్యమైనంత ఖచ్చితముగా సారాంశపరచుటకు అవి ప్రయత్నిస్తాయి. కానీ మనము ఈ పాఠములో చూచినట్లుగా, కొన్నిసార్లు అవి సంక్లిష్టమైన ప్రక్రియల వలన కూడా ఏర్పడతాయి. అత్యంత ఉత్తమమైన వేదాంత ప్రతిపాదనలు కూడా పరిధిలో పరిమితి కలిగి ఉంటాయి. అన్నియు కూడా ఏదో ఒక విధములో పొరపాటులుగలవిగా ఉంటాయి. ఫలితంగా, క్రమబద్ధ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వేదాంతశాస్త్రములోని వేదాంత ప్రతిపాదనలను మనము అధికముగా చదువుతుండగా, అవి ప్రేరేపితమైనవి కావనియు, అవి పొరపాటులు లేనివి కావనియు, మరియు వాటి అధికారము బైబిలు అంత గొప్పది కాదు అనే జ్ఞానముతో వాటితో మనకున్న అనుబంధమును నియంత్రించుకుంటు ఉండాలి.

తనకు క్రైస్తవ స్నేహితులే లేరని చెప్పిన ఒక స్నేహితునితో ఒకసారి మాట్లాడడం నాకు గుర్తొస్తుంది. ఒంటరిగా ఉంటున్నానని అతడు ఫిర్యాదు చేసాడు. కాబట్టి, వేరే వారితో సహవాసమును కలిగి ఉంటున్నావా అని నేను అతనిని అడిగాను. ఆయన నాతో, "నేను విశ్వసిస్తున్న దానితో ఏకీభవించు వేరొకని నేను కనుగొనలేకపోయాను. కాబట్టి, నాకు ఎటువంటి సహవాసమూ లేదు" అన్నాడు. నేను ఇలా స్పందించాను, "క్రీస్తునందు విశ్వసించు మరొకని కనుగొనలేకపోతున్నానని నీవు అంటున్నావా?" అన్నాను. అందుకు అతడు "ఓ, లేదు, అలా అని కాదు" అని బదులిచ్చాడు. "సమస్త విషయములలో నాతో ఏకీభవించునట్టి వేరొకని నేను కనుగొనలేకపోయాను అంతే" అన్నాడు. ఈ స్నేహితుని బట్టి నేను విస్మయమొందాను. వేదాంతశాస్త్రములోని వివరములన్నిటి విషయములో క్రైస్తవులు ఎన్నడూ అంగీకరించియుండలేదు అనే విషయాన్ని ఇతడు తెలుసుకొని ఉండవలసింది.

కాని విచారకరంగా, ఈ నా స్నేహితునికి భయంకరమైన ప్రాధాన్యతలు ఉన్నాయి. వేదాంతపరమైన ప్రతిపాదనలపై ఈయన ఎంతటి ఉద్ఘాటనను ఉంచాడంటే, ఇతరులతో సహవాసమును పెట్టుకోలేనంతగా అవి ఆయనను అభ్యంతరపరచాయి. శతాబ్దముల తరబడి, క్రైస్తవులు ఇతర క్రైస్తవులతో పాలుపంచుకొనునప్పుడు తమతమ వేదాంత నిబద్ధతలు ఆ పాలుపంపులను అభ్యంతరపరచునట్లుగా వాటిని అనుమతించినప్పుడే క్రీస్తు యొక్క పనికి భయంకరమైన హాని జరిగింది. ఈ యొక్క లేదా ఆ యొక్క వేదాంత అంశము యొక్క కోణములో ఇతరులు కూడా మన విశ్వాసములనే పాటించాలి అని మనము గట్టిగా చెప్పినప్పుడు, లేఖనము యొక్క నిర్దేశముల కంటే దూరముగా మనము వెళ్లిపోతున్నాము.

ఈ విషయములో, 1 కొరింథీయులకు 8:4-12లో అపొస్తలుడైన పౌలు చెప్పిన మాటలను గమనించండి. మన వేదాంతపరమైన నిబద్ధతలను గూర్చి అక్కడ ఈ మాటలను మనము చదువుతాము.

> **లోకమందు విగ్రహము వట్టిదనియు ... ఎరుగుదుము ... అయితే అందరియందు ఈజ్ఞానము లేదు. కొందరిదివరకు విగ్రహమును ఆరాధించినవారు ... ఏలయనగా జ్ఞానముగల నీవు విగ్రహాలయమందు భోజనపంక్తిని కూర్చుండగా ఒకడు చూచినయెడల, బలహీనమైన మనస్సాక్షిగల అతడు విగ్రహములకు బలి యియ్యబడిన పదార్థములను తినుటకు ధైర్యము తెచ్చుకొనును గదా? ... ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయు వారగుచున్నారు (1 కొరింథీయులకు 8:4-12).**

జ్ఞానముగల క్రైస్తవులు అంతటి జ్ఞానములేనివారిగా ఉన్న క్రైస్తవులను ప్రేమించాలని, వారికి సేవ చేయాలని పౌలు హెచ్చరించాడు. జ్ఞానముగల వారు తమ జ్ఞానమును బట్టి పనిచేయుట ద్వారా ఇతరులు అభ్యంతరపడకుండా వారి జ్ఞానమును నియంత్రించుకొనమని కూడా ఆయన హెచ్చరించాడు. విభజనలు

మరియు ఉన్నతవాదమును ప్రోత్సహించుటకంటే, మంచి వేదాంతము గలవారు అవసరములేని అంశములపై బలహీనమైన వేదాంతము గలవారితో సహవాసము చేయుటకు మార్గములను కనుగొనండి అని పౌలు గట్టిగా చెప్పాడు. క్లుప్తంగా చెప్పాలంటే, అంతగా అవసరములేని వేదాంత ప్రతిపాదనలలో ఖచితత్వము కంటే కూడా సహవాసము అనునది మిక్కిలి ప్రాముఖ్యం అని ఆయన వారికి బోధించాడు. ప్రతి వివరణలో కూడా మనలా ఆలోచన చేయని మన తోటి క్రైస్తవులతో కలిసి ఎట్లు పని చేయాలో నేర్చుకొనుటకు మనందరికీ ఇది సమయము. క్రైస్తవ జీవనము మరియు సమాజములో పాలుపంపులకు వేదాంత ప్రతిపాదనలు ఎలా సంబంధము కలిగియున్నాయో తెలుసుకున్న పిమ్మట, ఇప్పుడు మనము మూడవ ప్రధాన వేదాంత వనరును చూద్దాము: అది లేఖన వివరణ. క్రమబద్ధతలలోని ప్రతిపాదనలు మన బైబిలు అనువాదమును ఎట్లు ప్రభావితము చేస్తాయి?

## లేఖన వివరణ

లేఖన వివరణ అనేది క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు ప్రధానమైనది ఏలయనగా లేఖనములోని దేవుని ప్రత్యేక ప్రత్యక్షతను చూచుటకు ఇది ద్వారముగా ఉన్నది. లేఖనమును అనువదించుటలో సంఘమును పరిశుద్ధాత్ముడు నడిపించిన మూడు విధానాలను గూర్చి ఆలోచించుటకు సహాయపడుతుందని మరొక పాఠంలో మనము సూచించాము. ఈ విస్తృత వర్గములను ఈ విధముగా పిలచాము: సాహిత్య విశ్లేషణ, చారిత్రక విశ్లేషణ మరియు అంశ విశ్లేషణ. మొదటిగా, సాహిత్య విశ్లేషణ లేఖనములను ఒక చిత్రముగా చూస్తుంది, అనగా తమ ప్రత్యేక సాహిత్య లక్షణాల ద్వారా అసలు పాఠకులను ప్రభావితం చేయడానికి దైవ ప్రేరణలో మానవ రచయితలచే రూపొందించబడిన ఒక కళాత్మక ప్రదర్శన. రెండవదిగా, చారిత్రక విశ్లేషణ లేఖనములను చరిత్రకు ఒక కిటికీగా చూస్తుంది, అనగా లేఖనములు నిష్కపటముగా నివేదించు పురాతన చారిత్రక సంఘటనలను చూచి నేర్చుకొనే మార్గము. మరియు మూడవదిగా, అంశ విశ్లేషణ లేఖనమును ఒక అద్దముగా చూస్తుంది, అనగా మనకు ఆసక్తికరముగానున్న అంశములను మరియు ప్రశ్నలను సమీక్షించుటకు మార్గముగా ఉన్నది.

లేఖన వివరణలోని ఈ ఆకృతులను మదిలో ఉంచుకొని, మన బైబిలు అనువాదమును వేదాంత ప్రతిపాదనలు మెరుగుపరచునటువంటి మరియు అభ్యంతరపరచునటువంటి మార్గాలను మనము ఇప్పుడు అన్వేషించాలి.

### మెరుగుపరచుట

బైబిలులో చెదిరిపోయి ఉన్న వేదాంత ప్రకటనలను స్పష్టతరము చేయుట లేఖన వివరణలో ప్రతిపాదనలు మనకు ఉపయోగపడే అత్యంత స్పష్టమైన విధానాలలో ఒకటి.

వాస్తవమైన సంగతి ఒకటి ఉందా అంటే అది ఇదే: పరిశుద్ధ గ్రంథము అనునది చాలా క్లిష్టమైన పుస్తకము. దానిలోని విభిన్నమైన సాహిత్య రూపాలు, చారిత్రిక విషయాలు మరియు వేదాంత బోధలు ఎంతటి విశాలమైనవంటే బైబిలులో ఉన్న పొందికను చాలా మంది క్రైస్తవులు అర్థము చేసుకోనంతగా ఉంది. ఫలితముగా, ఇక్కడ నుండి లేదా అక్కడ నుండి ఈ వాక్యభాగము నుండి లేదా ఆ వాక్యభాగము నుండి కేవలము కొన్ని నియమములను నేర్చుకొనుటకు మాత్రమే దానిని శోధించుటకు మరియు అధ్యయనం చేయుటకు మనలో చాలా మంది సంతృప్తిపడుతున్నారు. బైబిలును గూర్చిన మన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అవగాహనను విశాలపరచుకొనుటకు మనము ప్రారంభించిన వెంటనే, మనము గందరగోళంలో దారితప్పిపోయినట్లుగా అనిపిస్తుంది.

శతాబ్దములుగా క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క వేదాంత ప్రతిపాదనలచే ప్రాతినిధ్యం వహించబడుతున్న నమ్మకమైన అనువాదము ఈ గందరగోళ పరిస్థితిలో సహాయపడుతుంది. అనేక శతాబ్దములుగా, లేఖనములో అగుపించే వేదాంతపరమైన ప్రకటనలను కనుగొనుటకు బాగా తెలిసిన క్రైస్తవులు ప్రయత్నించారు. లేఖన బోధ యొక్క సారంశములను తెలుసుకోవడం ద్వారా బైబిలులోని విభిన్నమైన ప్రదేశములలో మనము పయనిస్తుండగా మనకు సూచనలుగా అవి సహాయపడగలుగుతాయి.

బైబిలు వాక్యభాగంలోని ఒక బోధలోనికి ప్రవేశించుటకు క్రమబద్ధ వేదాంతశాస్త్రములో కనిపించే ప్రాముఖ్య వేదాంత అంశాలను సదరు వాక్యభాగం ఎలా స్పృశిస్తుంది అనేది చూచుట ఒక సహాయకరమైన మార్గము అని తరచు నేను విద్యార్థులకు చెప్తుంటాను. ఇప్పుడు, బైబిలులోని ప్రతి భాగము ప్రతీ వేదాంత ప్రతిపాదనను గూర్చి ఏదైనా చెప్పవలసిన పనిలేదు గాని, మూల వేదాంత ప్రతిపాదనలు మనస్సులో ఉంచుకొని ఒక వాక్యభాగమును చదివితే ఒక బైబిలు వాక్యభాగము పట్ల ఒక ధోరణిని సంపాదించుకోడానికి అవి చాలాసార్లు సహాయపడతాయి.

ఉదాహరణకు, "క్రమబద్ధ వేదాంతపండితులు ఉద్ఘాటించునటువంటి ఏ విషయమును ఆదికాండము 1వ అధ్యాయము బోధిస్తుంది?" అనునటువంటి ఒక ప్రశ్నను మనము అడగవచ్చు. మంచిది, అనేక విషయాల నడుమ, దేవుడు ఈ విశ్వానికి సృష్టికర్త అనే విషయాన్ని అది సూచిస్తుంది. మరియు క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ఉద్ఘాటించబడినట్లుగా మానవులను గూర్చి అది ఏమి చెప్తుంది? మంచిది, మనము సృష్టములనియు, మనము దేవుని పోలికెలో ఉన్నామనియు, మరియు ఈ భూమిపై ఆధిపత్యమును చెలాయించునట్లు దేవుడు మనకు ఆజ్ఞాపించాడనియు అది బోధిస్తుంది. క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని వాస్తవిక ప్రకటనలను కొన్ని వాక్యభాగాలు ఎలా స్పృశిస్తాయో నేర్చుకోవడం అనేది క్రమబద్ధీకులు అందించునటువంటి సహాయములలో ఉన్నతమైన మెరుగుబాటు.

లేఖన వివరణకు ప్రతిపాదనలు ఎంతటి విలువగలవైనప్పటికీ, మన లేఖన అనువాదమును అవి అభ్యంతరపరచు అత్యంత ప్రాముఖ్యమైన విధానమును గూర్చి కూడా మనము తెలుసుకొని ఉండాలి.

## అవరోధము

వాస్తవికతల క్షయకరణ అను విధానము ద్వారా క్రమబద్ధ వేదాంతపండితులు ఎట్లు లేఖనమును అనువదిస్తారో, బైబిలు వాక్యభాగముల స్పష్టమైన మరియు అవ్యక్తమైన వాస్తవిక ప్రకటనలపై ఎలా దృష్టిస్తారు మరియు మనకు లేఖనములు అందిస్తున్న ఇతర విషయములను ఎలా ప్రక్కన పెడతారు అనేదానిపై ఇప్పటికే మనము మాట్లాడాము.

కాని సత్యము ఏమంటే, విభిన్నమైన రీతులలో లేఖనము మనపై ప్రభావము చూపునట్లుగా దేవుడు లేఖనమును ప్రేరేపించాడు, ఈ మార్గములన్నిటిలో మనకు ఆయన నడిపింపు అవసరము గనుక ఆయన ఇలా చేసాడు. కాబట్టి, కేవలము వాస్తవిక ప్రకటనలను మాత్రమే మనము ఎత్తిచూపినప్పుడు, లేఖనములో దేవుడు మనకు అందిస్తున్న అనేక విషయముల నుండి మనలను మనము వైదొలగించుకొంటున్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విభిన్నమైన రీతులలో విభిన్నమైన ప్రభావములను లేఖనములు మనపై చూపుటకు ఎలా రూపించబడ్డాయో మనము మాట్లాడుకోవచ్చు. కానీ ఒక ఉపయోగకరమగు విధానము ఏమంటే అన్ని వాక్యభాగముల యొక్క మూడు సత్సంబంధిత కోణములను గూర్చి మాట్లాడుకోవడం.

మొదటి స్థానములో, బైబిలు వాక్యభాగములకు ఉపదేశించే ప్రభావం ఉంటుంది. అనగా, మనము తెలుసుకొని నమ్మవలసిన స్పష్టమైన మరియు అవ్యక్తమైన సత్యములను అవి తెలియజేస్తాయి. ఇదే క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క బలము. ఈ వాస్తవాలను వేదాంత ప్రతిపాదనలుగా ప్రత్యేకపరచి వాటిని సంకలనం చేయడమే దాని ఉద్దేశం.

కాని అదే సమయములో, బైబిలు వాక్యభాగములకు సూటియైన ప్రభావము కూడా ఉంటుంది. మన జీవితములకు స్పష్టమైన మరియు అవ్యక్తమైన నైతిక నిర్దేశములను అవి ఇస్తాయి. ఆజ్ఞల రూపంలో ఉన్న వాక్యభాగమును మనము పరిశీలిస్తే ఈ విషయం మరింత విదితమౌతుంది. కానీ ప్రధానంగా విషయాలను తెలియజేయుటకు మాత్రమే ఉద్దేశించబడిన వాక్యభాగాలకు కూడా నైతికమైన బాధ్యతలు ఉంటాయి.

2 తిమోతి 3:16-17 వచనములలో పౌలు ఈ విషయాన్ని చాలా స్పష్టపరచాడు. అక్కడ ఆయన చెప్పిన మాటలను మరలా వినండి:

> దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును,ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16-17).

పౌలు మాటల ప్రకారం, బైబిలులోని ప్రతి వాక్యభాగము కొంతమేర సూటియైన ప్రభావం చూపుటకు రూపించబడినది.

మూడవ స్థానములో, బైబిలు వాక్యభాగములకు ప్రభావిత ప్రభావం కూడా ఉంటుంది. అవి వ్యక్తంగానైనా అవ్యక్తంగానైనా చదవరుల యొక్క భావోద్వేగాలను తాకుతాయి. కీర్తనలు, లేదా బైబిలు రచయితలు భావోద్వేగములను ఎక్కువగా ఉద్ఘాటించునటువంటి ఉన్నతమైన భావోద్వేగపూరిత ఇతర వాక్యభాగములను చదివినప్పుడు లేఖనము యొక్క ఈ లక్షణము మరింత విదితమౌతుంది. కానీ ప్రతి బైబిలు వాక్యమునకు మనలను భావోద్వేగభరితంగా తాకే శక్తి ఉంటుంది.

యేసు పాతనిబంధనను ఈ విధంగా సారాంశపరచిన మత్తయి 22:37-40 వచనములను చూడండి.

> అందుకాయన “నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవ”ని అతనితో చెప్పెను (మత్తయి 22:37-40).

లేఖనములలో, ప్రేమ అనునది చాలా భావోద్వేగభరితమైన అంశము. మరియు యేసు మాటల ప్రకారం, అది మన విశ్వాసమునకు ఒక మూలమైనదిగా ఉంది. సమస్తవిధములైన పరిశుద్ధ భావోద్వేగములను మనము అనుభవించాలని బైబిలు రచయితలు మనకు పిలుపునిస్తున్నారు. పాపమును మరియు దాని పర్యవసానములను అసహ్యించుకొనుటకు మనము ప్రేరేపించబడాలని వారు ఆశిస్తున్నారు. మనము ఏడవాలని మరియు సంతోషించాలని మరియు లేఖనముల పుటలలో మనము చూస్తున్నవాటికి సరియైన మానవ భావోద్వేగములతో సంపూర్ణంగా మనము అనుభవిస్తూ స్పందించాలని వారు ఆశిస్తున్నారు.

లేఖనముల ఈ బహుముఖ రూపమే బైబిలులో వేదాంతపరమైన ప్రతిపాదనలను వెదకుట వరకే మనలను మనము పరిమితము చేసుకోకూడదు అనడానికి కారణం. మన వాస్తవాలను సూటిగా తెలుసుకోవడం ప్రాముఖ్యం. అలాగే మన నైతికతలను మరియు భావోద్వేగాలను కూడా సేరుగా పొందుకోవడం అంతే ప్రాముఖ్యం. జాగ్రత్తతో కూడిన వ్యాఖ్యానము ద్వారా లేఖనము యొక్క సంపన్నతను మనము కనుగొనవచ్చు. కానీ జాగ్రత్తతో కూడిన బైబిలు అనువాదము అనేది లేఖనములు మనకు అందించునట్టి విషయములన్నిటినీ పరిగణించునంత విశాలంగా ఉండాలి.

కాబట్టి క్రమబద్ధతలలోని ప్రతిపాదనలు మనకు అనేకమైన విలువలను అలాగే ప్రమాదాలను కూడా అందిస్తున్నాయి. అవి క్రైస్తవ జీవనమును, సమాజములో పాలుపంపులను మరియు లేఖన వివరణను పలువిధాలలో మెరుగుపరచగలవు. అలాగే ఈ మూడు ప్రధాన వేదాంత వనరులకు గల మన పొందును అవి అభ్యంతరపరచగలవు కూడా.

## ముగింపు

ఈ పాఠంలో మనము ప్రతిపాదనలను మరియు క్రమబద్ధతలను అన్వేషించాము. అవి ఏమై ఉన్నాయో మరియు ఎందునిమిత్తము అవి ప్రాముఖ్యమైనవో అనే దానిపై ఒక ప్రధాన అవగాహనకు మనము వచ్చాము. క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ప్రతిపాదనలు ఎలా ఏర్పడతాయో కూడా మనము చూసాము. మరియు అవి అందించే కొన్ని విలువలను మరియు ప్రమాదాలను కూడా మనము అన్వేషించాము.

వేదాంతపరమైన ప్రతిపాదనలను ఏర్పరచడం అనేది క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు అవసరం. క్రైస్తవ విశ్వాసము యొక్క సత్యములను ఎలా వ్యక్తపరచాలో మరియు దానిని ఎలా కాపాడాలో మనము నేర్చుకోవాలి. ఈ కారణముచేత, శతాబ్దాలుగా క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు వేదాంతపరమైన ప్రతిపాదనలు చాలా ప్రాముఖ్యమైనవిగా ఉన్నాయి మరియు నేడు కూడా ఒక మంచిదైన క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు అవి చాలా ప్రాముఖ్యమైనవిగా ఉన్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.